Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com 23 సోమవారం, డిసెంబర్ 2024 సంపుటి :2 సంచిక: 91 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




## ఇలాంటి ఘటనలను ఎవరూ ప్రోత్సహించకూడదు అల్లు అరవింద్



డిసెంబర్ 22 / తెలంగాణ వీణ

సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓయూ జేఏసీకి చెందిన పలువురు నాయకులు విధ్వంసం సృష్టించారు. ఇంటి ప్రహరీ గోడ దూకి.. ఇంటి లోపలికి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇంటి ఆవరణలో ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. రేవతి మృతికి కారణం అల్లు అర్జున్ అంటూ నినదించారు. ఆ తర్వాత సమాచారం అందుకున్న పోలీసులు సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని.. స్టేషన్‌కు తరలించారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడారు.ఇవాళ మా ఇంటి ముందు జరిగిన ఘటన అందరూ చూశారన్నారు. తాము సంయమనం పాటించాల్సిన సమయమని.. అందుకే అదే పాటిస్తున్నామన్నారు. ఇంటికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారని.. దాడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఎవరైనా గొడవ చేయడానికి వస్తే పోలీసులు తీసుకెళ్లడానికి సిద్ధంగానే ఉన్నారని తెలిపారు. ఎవరూ ఇలాంటి దుశ్చర్యలను ప్రేరేపించకూడదని.. ఇలాంటి ఘటన ఎవరికీ జరుగకూడదన్నారు.

## సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్
# క్షమాపణలు చెప్పాలి



డిసెంబర్ 22 / తెలంగాణ వీణ

సినీ నటుడు అల్లు అర్జున్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తన ఇమేజ్ డ్యామేజ్ చేశారంటూ సీఎం వ్యాఖ్యలపై ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు లీగల్ టీమ్ ఒప్పుకోలేదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తే ఇమేజ్ దెబ్బతిన్నదని అంటున్నారని విమర్శించారు. తెలంగాణలో ఇక సినిమాల బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు.మహిళా కుటుంబానికి అల్లు అర్జున్ పరిహారం కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. సినిమాకు రూ.2వేలకోట్లు వసూలు చేశారని.. రూ.10కోట్లు ఇస్తే పోయేదేముందని ప్రశ్నించారు. ఐకాన్‌స్టార్‌ని అరెస్ట్ చేస్తారా? అని అంటున్నారని.. మనిషి చనిపోయాక ఐకాన్ స్టార్ అయితే ఏంటీ? సూపర్‌స్టార్ అయితే ఏంటీ? చట్టానికి ఎవరూ చుట్టాలు కాదన్నారు. హీరో అయినా.. ఎమ్మెల్యే అయినా చట్టానికి అందరూ సమానమేనన్నారు. బాధిత కుటుంబానికి రూ.20కోట్లు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీరు రూ.వేల కోట్లు ఖర్చు పెట్టి సినిమా తీస్తే మాకేం సంబంధం అని ప్రశ్నించారు. దేశభక్తులు, తెలంగాణపై సినిమాలు తీస్తేనే బెనిఫిట్స్ కల్పిస్తామన్నారు. సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా.. ఎవరు చెప్పినా వినేది లేదన్నారు. అల్లు అర్జున్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా స్పందించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అల్లు అర్జున్ మీడియా సమావేశం నిర్వహించారు.

## కాంగ్రెస్ నాయకుల గల్లా పట్టి
# నిలదీయండి..



డిసెంబర్ 22 / తెలంగాణ వీణ

అన్నదాతలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. వంచనను గ్రహించి ఆంక్షలు వద్దని ఆందోళన చేయాల్సిన వేళ ఇది అని తెలిపారు. ఇప్పుడు మేల్కోకపోతే భరోసా ఉండదు.. గోస మాత్రమే మిగులుతుందని చెప్పారు. జాగ్రత్తగా ఉండాలని.. రైతు భరోసా ఎగవేతల మోసాన్ని ఎదురించాలని సూచించారు. ఆంక్షలు.. కోతలతో సగం మందికి ఎగనామం పెట్టే ఎత్తులను చిత్తుచేయాలని సూచించారు. ప్రతి ఎకరాకు.. ప్రతి రైతుకు పెట్టుబడి ఇవ్వాల్సిందేనని పట్టుబట్టాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఎత్తులను, నక్క జిత్తులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను గల్లా పట్టి నిలదీయాలన్నారు.రైతులకు కేటీఆర్ రాసిన బహిరంగ లేఖ యథాతథంగా..**తెలంగాణ రైతన్నలకు వందనం..!** నిన్న శాసనసభలో రైతు భరోసా మీద జరిగిన చర్చను మీరు చూసే వుంటారు! రైతు భరోసా పైనా ఏమీ చెప్పకుండా.. ఎటూ తేల్చకుండా సంబంధంలేని అంశాలపైకి చర్చను మళ్లించి అసలు సంగతిని అతి తెలివితో పక్కదారి పట్టించాడు ముఖ్యమంత్రి! బాగా అలవాటైన అటెన్షన్ డైవర్షన్ జిమ్మిక్కులను ప్రదర్శించాడు! రైతు భరోసా పథకంపైన ఆంక్షలు.. అనుమానాలు.. సందేహాలు వేటికి సమాధానం చెప్పకుండా దాట వేసింది ప్రభుత్వం!అంతేకాదు.. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు రైతుబంధు పథకంపై పచ్చి అబద్ధాలతో కూడిన దుష్ప్రచారాన్ని, దాడిని చేశారు! అన్నంపెట్టే రైతును దొంగలా చిత్రించే దుర్మార్గానికి ఒడిగట్టారు! కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వరుస చూస్తే.. కోతలు కొర్రీలు పెట్టి రైతు భరోసాను సగానికి సగం ఎగవేసే ఎత్తుగడతో ఉన్నట్టు అర్థమైంది..! తిండి పెట్టే రైతుకు తొండి చేసి పైసలు ఎగ్గొట్టే పన్నాగం ప్రారంభమైంది! విధివిధానాలు.. మార్గదర్శకాలు ఏమీ సభలో చెప్పకుండా సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తాం అని ఒక మాట చెప్పి తప్పించుకుంది సర్కారు!రైతన్నలారా%ౌ%రైతుబంధును బొంద పెట్టి పనికిమాలిన షరతులు విధించి అరకొరగా రైతు భరోసా అమలు చేసి మిమ్ముల్ని నిండాముంచే ఒక పెద్ద దోఖా జరగబోతున్నది! అప్రమత్తంగా వుండాల్సిన సమయం ఇది..! మోసపోకుండా జాగ్రత్తగా వుండాల్సిన సందర్భం ఇది! స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటడం కోసం..ఏవో మాయోపాయాలు చేసి మమ అనిపించి పెట్టుబడి సాయానికి పూర్తిగా ఘోరీ కట్టే ఘోరాలు చేయబోతున్నారు!అన్నదాతలారా తస్మాత్ జాగ్రత్త! వంచనను గ్రహించి ఆంక్షలు వద్దని ఆందోళన చేయాల్సిన వేళ ఇది..! ఇప్పుడు మేల్కోకపోతే భరోసా వుండదు ..గోస మాత్రమే మిగులుతుంది!ఉమ్మడి రాష్ట్రంలో సాగు సంక్షోభం లో మునిగి.. వెన్ను విరిగిన తెలంగాణ అన్నదాతను ఆదుకోవడానికి కేసీఆర్ గారి నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో అనేక విప్లవాత్మక పాలసీలను పథకాలను ప్రవేశపెట్టింది.! తెర్లైన రైతు తేరుకున్నడు.. ఆగమైన ఎవుసం బాగుపడ్డది! ముఖ్యంగా.. రైతుకు రంధి లేకుండా రెండు పంటలకు పెట్టుబడి సాయం అందించేందుకు కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం వ్యవసాయాన్ని ఒక పండుగలా మార్చడంలో కీలక పాత్ర పోషించింది!

2

## తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం
# దెబ్బతీస్తోంది

డిసెంబర్ 22 / తెలంగాణ వీణ



తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని.. ఈ చర్యను యావత్ తెలంగాణ సమాజం కలిసికట్టుగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ మహిళలను, పండుగలను అవమానించారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి అందరి అమ్మ వంటిదని.. ఆ తల్లిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు.


2

## కువైట్ ప్రధానిని భారతదేశానికి ఆహ్వానించిన ప్రధాని మోదీ

డిసెంబర్ 22 / తెలంగాణ వీణ



ప్రధాని నరేంద్రమోదీ కువైట్ ప్రధాని షేక్ అహ్మద్ అల్ అబ్దుల్లా అల్ అహ్మద్ అల్ సబాను భారత దేశానికి ఆహ్వానించారు. కువైట్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ షేక్ అహ్మద్ అల్ అబ్దుల్లాతో సమావేశమయ్యారు. ఇరుదేశాల సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశంపై ఆ సమావేశంలో చర్చించారు. రాజకీయ, వాణిజ్య, ఇంధన, రక్షణ, భద్రత, ఆరోగ్యం, ఎడ్యుకేషన్, టెక్నాలజీ, సాంస్కృతిక భాగస్వామ్యాలపై వీరిమధ్య చర్చ జరిగింది.రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని ఈ సమావేశంలో ఇరు దేశాల అధినేతలు నిర్ణయించారు. వివిధ రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పటిష్ఠం చేసుకునేందుకు కువైట్ బృందం ఒకసారి భారత్‌లో పర్యటించాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆహ్వానించారు. భారత విదేశాంగ శాఖ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించింది.



## అభిమానులకు అల్లు అర్జున్
# కీలక రిక్వెస్ట్..!

డిసెంబర్ 22 / తెలంగాణ వీణ

ప్రముఖ నటుడు అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా అభిమానులకు కీలక సూచన చేశారు. తన ఫ్యాన్స్ తమ అభిప్రాయాలను బాధ్యతాయుతంగా వ్యక్తపరచాలని, ఎవరినీ వ్యక్తిగతంగా కించపరిచే విధంగా పోస్టులు వేయవద్దని సూచించారు. ఫ్యాన్స్ ముసుగులో గత కొన్ని రోజులుగా ఫేక్ ఐడీ, ఫేక్ ప్రొఫైల్స్‌తో పోస్టులు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. నెగెటివ్ పోస్టులు వేస్తున్న వారికి దూరంగా వుండాలని నా ఫ్యాన్స్‌కు సూచించారు. సంధ్య థియేటర్ వ్యవహారం కొత్త మలుపు తీసుకున్నది. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్‌పై తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే.థియేటర్‌లో ఒక తల్లి చనిపోయినా మానవత్వం లేకుండా రూఫ్‌టాప్ ఓపెన్ చేసి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయాడని విమర్శించారు. అయితే, పోలీసుల అనుమతి లేకుండానే థియేటర్‌కు వెళ్లి, రోడ్‌షో, ర్యాలీ నిర్వహించినట్లు వస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవమని అల్లు అర్జున్ స్పష్టంచేశారు. అయితే, తనపై వస్తున్న విమర్శలపై అల్లు అర్జున్ తోసిపుచ్చారు. తొక్కిసలాట ఘటనలో తన వ్యక్తిత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని వాపోయారు. థియేటర్ వద్ద జరిగిన ఘటన చాలా దురదృష్టకరమని.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నానని, చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తన ఇమేజ్‌ను డ్యామేజ్ చేసే ప్రయత్నం జరుగుతుందని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.



Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## కాంగ్రెస్ కొర్రీలతో మళ్లీ కొట్లాటలే

అన్నం పెట్టే రైతన్నల కష్టాలు తెలిసినవాడు.. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చినవాడు.. చట్టాలపై అవగాహన కలిగినవాడు.. 'నేను కూడా కాపోన్నే.. నాకు కూడా పొలం ఉన్నది, వ్యవసాయం చేస్త, రైతు కష్టాలు నాకూ తెలుసు' అని కేసీఆర్ తరచూ చెప్తారు. రైతుల కష్టాలను కండ్లారా చూసిన కేసీఆర్ భూ సమస్యలకు శాశ్వత ముగింపు పలికేందుకు పలు సంస్కరణలను తీసుకువచ్చారు. అందులో భాగంగానే భూ వివాదాలకు, బ్రోకర్లు, దళారుల దందాకు చెక్ పెట్టేందుకు, వ్యవసాయ భూములకు భద్రత కల్పించే లక్ష్యంతో నాటి ముఖ్యమంత్రిగా కేసీఆర్ 2020, అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చారు. కలెక్టర్‌లు, ఆర్డీఓలు, తహశీల్దార్లు, భూ చట్టాలపై అవగాహన ఉన్న వారందరితో వందల సార్లు చర్చించిన తర్వాత 2020 నూతన ఆర్వోఆర్ చట్టం, ధరణి అనే పోర్టల్‌కు రూపకల్పన చేశారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ధరణి పోర్టల్ ద్వారా వేగంగా పట్టాలు చేతికందిస్తూ, భూ రికార్డులు సైతం భద్రంగా ఉంచుతూ వారిలో భరోసా నింపారు. అంతేకాదు అవినీతికి తావు లేకుండా, పైరవీలు, అవకతవకలకు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయాల్లోనే రిజిస్ట్రేషన్ల సేవలందించారు. భూ వివాదాలు లేకుండా ధరణి తీసుకొచ్చి లక్షల మంది రైతుల సమస్యలను పరిష్కారం చేశారు.

### ధరణి సాఫ్ట్‌వేరే దిక్కు

ధరణి వచ్చిన తర్వాతనే రైతుల జీవితాలు కుదుటపడ్డాయి. తమ భూములకొచ్చిన ఢోకా లేదని గుండెపై చేయి వేసి హాయిగా నిద్రపోగలుగు తున్నారు. కానీ, కుట్రపూరితంగా ఆర్థిక నేరాలకు పాల్పడిన సంస్థలకు ధరణిని కట్టబెట్టి రాష్ట్ర భూముల సమాచారాన్ని దేశ సరిహద్దులు దాటించారని అపోహలు కలిగించేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రసగించారు. ధరణి వచ్చిన నాటినుంచి నేటిదాకా సాఫ్ట్‌వేర్ ద్వారా 70 లక్షల రైతుల కోటి 52 లక్షల ఎకరాల భూమిలో ఒక్క ఎకరం కాని, గుంట భూమి కాని ఎలాంటి చిన్న మార్పు కూడా జరగలేదు. రైతులు వేలిముద్ర వేస్తేనే ధరణిలో మార్పులు జరిగాయి తప్ప ఇతరుల ప్రమేయంతో కానీ లేక ధరణి పోర్టల్ కానీ తనకు తానుగా ఎటువంటి మార్పులు చేయలేదనేది వాస్త వం. 70 లక్షల మంది భూ యజమానులైన రైతుల సాక్షిగా ఇది సత్యం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు, ధరణిపై ఆయన చేస్తున్న వ్యాఖ్యలు దుష్ప్రచారం, అసత్యాలు మాత్రమే. నేడు భూ భారతిలో ఉపయోగిస్తున్న సాఫ్ట్‌వేర్ కేసీఆర్ తెచ్చిన ధరణి సాఫ్ట్‌వేర్ కావడం గమనార్హం.

భూ రికార్డుల చరిత్ర: కాకతీయ రాజులు (1163–1323) మొదట అనేక చెరువులు, కాలువలను తవ్వించి వ్యవసాయానికి నీటిపారుదల సౌకర్యం కలిగించిన తర్వాత, రైతులు భూమిలో పంటను మూడేండ్లు ఉచితంగా పండిచుకునేవారు తర్వాత 4వ సంవత్సరం నుంచి రెవెన్యూ సుంకం 1/4 నుంచి 1/2 వరకు వసూలు చేసేవారు.

షేర్ షా సూరి (1486–1545) మొట్టమొదటిసారి క్రమపద్ధతిలో భూ సర్వే చేయించారు. రెవెన్యూ సుంకం ఎకరాకు పండిన పంటలో 1/3 లేక 1/4 వంతు వసూలు చేసేవారు. వసూలు కోసం అమ్మిన్, మొగ్దుం, షిక్దర్, పట్వారీ అనే అధికారులను నియమించారు. (1556–1605) షేర్ షా సూరి రెవెన్యూ వ్యవస్థలోని లోపాలను అక్బర్ సవరించి గత పదేండ్ల సగటు పంట దిగుబడిపై రెవెన్యూ సుంకాన్ని వసూలు చేసేవారు.

1880 దశకంలో అప్పటి నిజాం రాష్ట్ర ప్రధానమంత్రి సాలార్ జంగ్ రెవెన్యూ సంస్కరణలను తెచ్చి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉండటం కోసం 'వతన్‌దారి' విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పుడే ప్రతి రెవిన్యూ గ్రామంలో కరణం పటేల్ (పట్వారీ), మాలిపటేల్ (నీటి తీరువా, ఇతర పన్నులు), పోలీస్ పటేల్ (శాంతిభద్రతలు) వ్యవస్థను ఏర్పాటుచేశారు. ఈ మూడు వ్యవస్థల వల్ల గ్రామా ల్లో ప్రజలు నానా అవస్థలు పడటం, ఆ వ్యవస్థలపై అనేకమా ర్లు ఉద్యమించటం వంటి అంశాలను మనం చరిత్రలో చదివాం. 'మా భూమి', 'భక్త రామదాసు' చిత్రాల్లో కనులకు కట్టినట్టుగా ఈ వ్యవస్థల దురాక్రమణలను అందరు చూసినవారే.

1971లో అప్పటి ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు భూ సంస్కరణలు, భూ పరిమితి చట్టం (ల్యాండ్ సీలింగ్) తీసుకువచ్చి భూస్వాముల వద్ద ఉన్న వందల ఎకరాల భూమిని గ్రామీణ పేదలకు పంచి ఎంతోమంది ప్రజలకు జీవనాధారం కల్పించారు. అప్పటినుంచే చిన్న, సన్నకారు కమతాలు ఏర్పడ్డాయి. 1984లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక జనవరి 10న పటేల్, పట్వారీ వ్యవస్థను ఎత్తివేశారు. నాటి కేంద్ర ప్రణాళిక సంఘం తన సర్వేలో భూ వివాదా ల గురించి నివేదికలో గ్రామీణ ప్రాంతాల్లో 2%, పట్టణ ప్రాంతాల్లో 14%, నగర పరిసరాల్లో 28% ఉన్నట్టుగా వెల్లడించింది. ఇక సివిల్ కోర్టులలో భూ వివాదాల కేసులు మూడింట రెండు వంతులున్నట్టు వెల్లడించింది. భూమిపై హక్కులు వాస్తవ పరిస్థితి కచ్చితంగా తెలిపే రికార్డులు, మెరుగైన భూ పరిపాలన విధానం వల్ల స్థూల దేశీయోత్పత్తిలో 1.3 శాతం పెరుగుతుందని ఒక అంచనా. అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి దేశాల్లో భూమిపై యాజమాన్య హక్కులను పూర్తిగా భద్రత కల్పించే టైటిల్ గ్యారెంటీ వ్యవస్థ ఉన్నది. 2012లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ల్యాండ్ సీలింగ్ అమెండ్‌మెంట్ యాక్ట్‌ను ప్రవేశపెట్టింది. కానీ, రాష్ట్రంలో ఉన్న మొత్తం సాగు భూమిలో కేవలం 0.58 శాతం మాత్రమే ఈ చట్టం ద్వారా పంచగలిగింది. బీహార్ ప్రభుత్వం 2009లో బీహార్ ల్యాండ్ ట్రిబ్యునల్ ఏర్పాటుచేసింది. కానీ, ఈ చట్టం కేవలం పెండింగ్ కేసుల పరిష్కారంపైనే దృష్టిపెట్టింది. కానీ, రెవెన్యూ వ్యవస్థలోని లోపాలకు ఎలాంటి పరిష్కారం చూపెట్టలేదు. భూ రికార్డుల ప్రక్షాళన (ఎల్‌ఆర్‌యూపీ): రెవెన్యూ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని 2017లో చేపట్టింది. దాదాపు 86 ఏండ్ల తర్వాత దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఈ భూ రికార్డుల సమగ్ర ప్రక్షాళన జరిగింది. కేసీఆర్ ప్రభుత్వం 2017 సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు వంద రోజుల్లో భూ రికార్డుల సమగ్ర ప్రక్షాళన (ఎల్‌ఆర్‌యూపీ), రెవెన్యూ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించింది. రాష్ట్రంలోని 584 మండలాల్లోని 10,823 రెవెన్యూ గ్రామాల్లో 1,507 బృందాలతో సర్వే నిర్వహించారు. అత్యంత క్లిష్టమైన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిన రెవెన్యూ శాఖ ఉద్యోగులకు ప్రోత్సాహకంగా ఒక నెల వేతనాన్ని అందించింది. తెలంగాణ రాష్ట్ర మొత్తం భూభాగం 1,12,077 చదరపు కిలోమీటర్లు కాగా, మొత్తం భూవిస్తీర్ణం 2.80 కోట్ల ఎకరాలు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 1.78 కోట్ల సర్వే నెంబర్లలో ఉన్న 72,09,694 ఖాతాలకు చెందిన 2,38,28,180 ఎకరాల భూ రికార్డులను పరిశీలించారు. ఇందులో కోటి 42 లక్షల ఎకరాలు వివాదాలు లేని వ్యవసాయ భూమిగా గుర్తించి పార్ట్–ఏలో చేర్చారు. 16.5 లక్షల ఎకరాల భూమి చుట్టూ పలు వివాదాలున్నట్టు నిర్ధారించి పార్ట్–బీలో చేర్చారు. 80.6 లక్షల ఎకరాలు సాగుకు యోగ్యం కాదని నిర్ధారించారు.

మొదటిపేజీ తరువాయి

## తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోంది

బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి ఎన్నారై విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆన్‌లైన్ సమావేశంలో వివిధ దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులతో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎన్నారై విభాగం మహేశ్ బిగాల సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నారైలు పోషించిన పాత్రను మరవలేమన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో అవహేళనలకు గురైనా కూడా తెలంగాణ తల్లి మనతో స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లికి ఉద్యమ కారులు, కవులు, కళాకారులు కలిసి రూపం ఇచ్చారని, అలాంటి తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. జొన్నలు, మక్కలు విదేశాల్లో కూడా పండుతాయని, అలాంటప్పుడు అవి తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమంటూ ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. విగ్రహం మార్చడం విషయంలోనూ ప్రభుత్వం గోప్యత పాటించిందని, ప్రజల ఆమోదం ఉన్నట్లయితే గోప్యత ఎందుకు పాటించినట్లని ప్రశ్నించారు. ఉద్యమ తెలంగాణ తల్లి కోసం మరొక పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లిపై ప్రేమతో విగ్రహ ప్రతిష్టాపన కోసం అనేక గ్రామాల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని వెల్లడించారు. కొత్త తెలంగాణ తల్లికి గెజిట్ జారీ చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. భారత మాత, అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు కూడా గెజిట్ ఉందా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్నారైలు మాట్లాడుతూ బతుకమ్మకు పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడానికి ఎమ్మెల్సీ కవిత ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ అస్థిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని తిప్పికొట్టడంలో తాము కూడా భాగస్వాములవుతామని ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ఎండగుతామని, మన సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం కృషి చేస్తామన్నారు. ఉద్యమ తెలంగాణ తల్లిని రక్షించుకునే క్రమంలో తమ వంతు సాయం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం, జాగృతి రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, వివిధ దేశాల బీఆర్ఎస్, జాగృతి నాయకులు జ్యోతి ముద్దం, నవీన్ రెడ్డి, నాగెందర్ రెడ్డి, సుమన్ బల్మూరి, నాగరాజు గుర్రాల, కల్యాణ్ కాసుగంటి, నందిని, అనిల్ శ్రీకర్, శేఖర్, కిశోర్, ప్రభాకర్, సంపత్, రవి దన్నపునేని, హరి ప్రసాద్, శ్వేత, ఆదర్శ, సుకృతి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్ క్షమాపణలు చెప్పాలి

మొదటిపేజీ తరువాయి

తన ఇమేజ్‌ని డ్యామ్ చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ ఘటనలో తాను ఎవరినీ నిందించదలచుకోలేదన్నారు. అయితే ఎక్కడా సీఎం రేవంత్‌రెడ్డి పేరు ప్రస్తావించకపోయినా.. కాంగ్రెస్ నేతలు మాత్రం అల్లు అర్జున్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం చేస్తున్నారు. థియేటర్‌లో ఓ తల్లి చనిపోయినా మానవత్వం లేకుండా రూఫ్‌టాప్ ఓపెన్ చేసి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయిన ఆ హీరో ఏం మనిషి..? ఆ వ్యక్తి హీరోనే కాదంటూ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, పోలీసుల అనుమతి లేకుండానే థియేటర్‌కు వెళ్లానని.. రోడ్‌షో చేశానంటూ చేసిన ఆరోపణలను అల్లు అర్జున్ ఖండించారు. పోలీసుల అనుమతి తీసుకున్నామని థియేటర్ యాజమాన్యం చెబితేనే అక్కడికి వెళ్లానన్నారు. తొక్కిసలాట ఘటనలో తన వ్యక్తిత్వాన్ని దుష్ప్రచారం చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## మైనారిటీ గురుకులంలో ఫేర్వెల్ పార్టీ వేడుకలు

**మెట్ పల్లి తెలంగాణ వీణ (డిసెంబర్22)**

మైనారిటీ గురుకులం పాఠశాలలో ఇంటర్మీడియట్ ఫేర్వెల్ పార్టీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ నిరంజన్ రెడ్డి, ఆర్ ఎల్ సి డాక్టర్ రాజేందర్ దాసరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము గురుకుల విద్యార్థుల సౌకర్యం కొరకు ఎంతో ఖర్చు చేస్తుందని దీనిలో భాగంగా గురుకులంలో చదివే విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని చేడు అలవాట్లకు దూరంగా ఉండలని సూచించారు. మైనారిటీ గురుకుల పాఠశాలకు, అధ్యాపకులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకరవాలని అన్నారు. అనంతరం సి ఐ నిరంజన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కన్నం తిరుపతి, హరీష్,రాకేష్,సయ్యద సమీనా,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## కాంగ్రెస్ నాయకుల గల్లా పట్టి నిలదీయండి..

రైతు ఎవరి ముందూ పెట్టుబడి కోసం చేయి చాచే దుస్థితి లేకుండా వానాకాలం.. యాసంగి రెండు పంటలకు అవసరమైన పైసలు నేరుగా బ్యాంకు ఖాతాల్లో పడే ఒక అపురూపమైన ఆలోచన ఆచరణే రైతుబంధు! కుప్పకూలిన వ్యవసాయాన్ని నిలబెట్టాలన్న సంకల్పంతో తేడా చూప కుండా ప్రతి రైతుకూ పెట్టుబడి పైసలు ఇవ్వాలని నిర్ణయించాం! మొత్తం 11 సీజన్లలో 73 వేల కోట్ల రూపాయలను కర్షకుల ఖాతాల్లో జమ చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం! అవినీతికి.. లీకేజీలకు తావులేని అతిపెద్ద నగదు బదిలీ పథకం రైతుబంధు! యావత్ ప్రపంచం మెచ్చింది..దేశంలో అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయి! అంతేకాదు%ా% మరో 28వేల కోట్లు రుణమాఫీ కింద నేరుగా రైతుల బ్యాంకు అకౌంట్లలో పడ్డాయి! ఈ రెండు స్కీమ్ ల ద్వారానే అక్షరాలా లక్షకోట్ల రూపాయలు అన్నదాతల ఖాతాల్లో డైరెక్ట్ గా జమయ్యాయి! దుక్కి దున్నేవాడి దుఖం తీర్చాలన్న లక్ష్యంలో%ా% రైతన్న మీద ప్రేమతో ఈ బృహత్ కార్యక్రమాన్ని అమలు చేసాం! ప్రతి పైసాను సద్వినియోగం చేసుకొని..పుట్లకొద్ది పంటలు పండించి లక్షల కోట్ల సంపద సృష్టించారు మీరు! 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్లైనా అధికారంలోకి రావాలని అన్ని వర్గాలతో పాటు రైతాంగానికి కూడా కాంగ్రెస్ పార్టీ ఇష్టమొచ్చిన హామీలను గుప్పించింది! కేసీఆర్ ఎకరానికి 10వేలే ఇస్తున్నడు.. మేం పవర్ లోకి వస్తే 15 వేలు ఇస్తామని వాగ్దానం చేసారు! రైతుభరోసా కింద ప్రతి ఎకరానికి ఏడాదికి 15వేలు ఇస్తామని పార్టీ మేనిఫెస్టోలో చెప్పారు! గద్దెనెక్కిన వంద రోజుల్లో తప్పకుండా అమలు చేసి చూపిస్తామని గ్యారెంటీ కార్డులు ఇంటింటికి తిరిగి పంచారు! కాంగ్రెస్ పార్టీ గెలిచి.. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది కాలం గడిచిపోయింది! ఇంతవరకూ రైతు భరోసా జాడా పత్తా లేదు! పదిహేను వేలు ఇయ్యలేదు సరికదా వున్న పదివేలను ఊడగొట్టారు! ఇప్పటికే రెండు పంట సీజన్లు అయిపోయాయి.. మూడో సీజన్ కూడా వచ్చేసింది! ఈ వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టారు! నిన్న యాసంగి రూ. 2500 కోత వేసారు! ఇప్పటి యాసంగి ఇస్తారో లేదో తెలియదు! మొత్తంగా ఒక్కో రైతుకు ఒక్కో ఎకరానికి 17,500 రూపాయలను బాకీ పడ్డది రేవంత్ రెడ్డి సర్కారు! అన్నదాతల ఖాతాల్లో పడాల్సిన పైసలు ఇవి! రైతులకు హక్కుగా రావాల్సిన సొమ్ము ఇది! వదులుకోవద్దు! అందుకే ప్రతి రైతు ఈ విషయాన్ని కచ్చితంగా గుర్తు పెట్టుకోవాలి! ఈ సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తామని చెబుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం! అందరి రైతులకు ఇస్తారా లేదా అని శాసన సభలో ప్రశ్నిస్తే సప్పుడు లేదు సమాధానం లేదు! పైగా రాళ్లూ రప్పలకు ఇచ్చి రైతుబంధు ఇచ్చి దుర్వినియోగం చేసారని అడ్డగోలు గా వాదించారు కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు! సర్కారు వైఖరిని గమనిస్తే అర్థంలేని కొర్రీలు .. కోతలు పెట్టి అరకొరగా అమలు చేసి రైతు భరోసా ఇచ్చేసినం అని చెప్పి చేతులు దులుపుకోవాలని కుట్ర చేస్తున్నట్లు స్పష్టంగా అర్థమైతున్నది! అసలు..కొత్తగా ఈ సంక్రాంతి తరువాత రైతు భరోసా వేసే రాగం ఎందుకు అందుకున్నారు? ఇప్పుడు వేసేది వానాకాలం పైసలా? యాసంగి పైసలా? ఏడాదికి ఒకే పంటకు ఇస్తారా.? రెండు పంటలకు వేస్తారా? ఈ కుట్రను కూడా రైతాంగం గుర్తించాలి! ఇప్పుడు వేయాల్సింది ఎకరానికి రూ,7500 కాదు..రూ. 17500 అని అన్నదాతలు గట్టిగా అడిగితీరాలి! రైతు భరోసా విధి విధానాలు నిర్ణయిస్తామని కేబినెట్ సబ్ కమిటీ వేసి కాలయాపన చేసారు! జిల్లాల్లో సదస్సులు పెట్టి అభిప్రాయ సేకరణ అంటూ ఇంకొంత కాలం సాగదీసారు! ఎన్నికల ముందు ఎవరి అభిప్రాయాలు తీసుకొని ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి 15వేలు ఇస్తామన్నారు..? ఇప్పుడెందుకు ఈ నాటకాలు! ఎన్నికలు ఏరుదాటగానే తెప్ప తగలేస్తున్నారా? గత ఏడాది కాలంగా లీకులు ఇస్తూ ఇన్ కం టాక్స్ కట్టేవాళ్లకు పాన్ కార్డు వున్న వాళ్లకు రైతుబంధు కట్ అని పత్రికల్లో కథనాలు రాయించారు! లక్షలాది మంది ఉద్యోగులకు ఇక భూమితో బంధం తెంపేస్తారా? బ్యాంకు లోన్లు సులభంగా రావడం కోసం ఐటీ చెల్లించి.. పాన్ కార్డు తీసుకున్న వాళ్లందరి నోట్లో మన్నుకొడతారా? కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకో కుతంత్రం కూడా చేస్తున్నది! కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ మార్గదర్శకాలనే రైతు భరోసా కూడా వర్తింపజేస్తామని చెబుతున్నారు! అదే.. గనుక జరిగితే రాష్ట్రంలో సగం మంది రైతులకు కూడా పెట్టుబడి పైసలు రావు! 70 లక్షలకు పైగా రైతన్నలు వుంటే..30 లక్షల మందికి కూడా పీఎం కిసాన్ రావట్లేదు! ప్రతియేటా లబ్దిదారుల సంఖ్య పడిపోతూనే వుంది! పీఎం కిసాన్ గైడ్ లైన్స్ పెద్ద దగా.. కాంగ్రెస్ దగాకోరులు ఢిల్లీలో పీఎం కిసాన్ మార్గదర్శకాలు వద్దంటారు.. గల్లీలో వాటినే ముద్దంటున్నారు! ఇప్పటికే బడేభాయ్ బాటలోనే చోటే భాయ్ నడుస్తున్నడు.. రైతు భరోసా విషయంలో కూడా ఆ తోవలోనే పోతే.. 40 లక్షల మంది పైగా అన్నదాతలకు మొండిచెయ్యే గతి! రైతు బంధు మీద కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారం అంతా.. రైతు భరోసాకు కోతలు పెట్టే దురుద్దేశంతో చేస్తున్నదే! రూ. 22 వేల కోట్లు రియల్ ఎస్టేట్ ప్లాట్లకు .. క్రషర్లుకు ఇచ్చారని దుష్టబుద్ధితో దుర్మార్గమైన ప్రచారం చేస్తూ రైతులను అవమానిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం! వాస్తవం ఏంటంటే..వానాకాలంలో పోల్చితే యాసంగిలో సాగు తగ్గుతుంది! పత్తి, పసుపు, చెరుకు వంటి పంటలు రెండు సీజన్లు వేయడం సాధ్యంకాదు! కేసీఆర్ ప్రభుత్వం నాడు.. యాసంగిలో కూడా వానాకాలం లెక్క ప్రకరామే రైతుబంధు పైసలు జమ చేసింది! యాసంగిలో వేసిన రైతు బంధు పైసలను దుర్వినియోగం లెక్కల్లో వేసి అన్నదాతలను దొంగలుగా చేసి చూపుతున్నారు.. కాంగ్రెస్ గజదొంగలు! ఇప్పుడు సీఎంగా వున్న రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో వున్నప్పుడు రెండు పంటలకు కాదు.. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని మయాదారి ముచ్చట్లు చెప్పాడు! ఆ మనిషే ఇప్పుడు.. రెండో పంటకు ఇచ్చిన రైతుబంధుపై తప్పుడు ప్రచారం చేసి కర్షకులను కించ పర్చేలా మాట్లాడుతున్నడు! ఖజానాలో సొమ్మంతా రైతు కొల్లగొట్టినట్టు ప్రచారం చేయడం సమంజసమా? ఐదెకరాలు లోపే ఇస్తామని.. పంటలు వేసారో లేదో సర్వేలు చేసి డబ్బులు వేస్తామని అన్నం పెట్టే రైతు మీద ఆంక్షలు పెట్టడం అనుమానించడం న్యాయమా? బక్క రైతుకే ఎందుకు ఇన్ని షరతులు..! అన్నంపెట్టే వాళ్లంటే అంత అలుసా? ఎన్నికల ముందు.. అందరికీ అన్నీ అని చెప్పి.. ఇప్పుడు కొందరికే అని మాట మార్చడం నీతిలేని నీచమైన మోసం కాదా? నిజానికి..రైతుబంధు లబ్ధి దారుల్లో 80 శాతం దళిత గిరిజన బహుజన రైతులే వున్నారు! పదెకరాలు పైబడి వున్న రైతులు 1.3 శాతం మంది మాత్రమే వున్నారు! బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ లెక్కలను పక్కాగా తేల్చింది! ఈ వాస్తవాలను కప్పిపుచ్చి.. రైతుబంధు మీద తప్పుడు ప్రచారం అందుకున్నారు! పంట పెట్టుబడి రైతు హక్కు.. భిక్ష కాదు! రైతుకు ఏమిచ్చినా ఎంతిచ్చినా తక్కువే! విత్తు వేసిన నాటి నుంచి పంట అమ్మేదాకా ఎన్ని గండాలో రైతుకు! రాష్ట్రంలో 47 శాతం మందికి ఉపాధినిచ్చే పెద్ద పరిశ్రమ వ్యవసాయం! రెతులు రైతు కూలీల బతుకుదెరువు బాగుండాలంటే వ్యవసాయానికి సబ్సిడీ ఇవ్వాల్సిందే కదా! రైతన్నకు ఇచ్చే సాయాన్ని దానధర్మంగా చూడొద్దు.. భారంగా చూడొద్దు బాధ్యతగా చూడాలి. సీఎం రేవంత్ రెడ్డి.. నాడు ప్రతిపక్షంలో వున్నప్పుడు 22 లక్షల మంది కౌలు రైతులకు పెట్టుబడి పైసలు గ్యారెంటీ ఇస్తామని బహిరంగ లేఖ రాసాడు! అసలు రైతుతో పాటు.. కౌలు తీసుకున్న రైతుకు కూడా ఎకరానికి 15వేలు తప్పకుండా ఇస్తామని హామీ ఇచ్చారు! ఆ 22 లక్షల మంది కౌలు రైతులు కళ్లల్లో ఒత్తులేసుకొని ఎదురు చూస్తున్నారు రైతు భరోసా కోసం..! సంక్రాంతి తర్వాత వేసే రైతు భరోసా కౌలు రైతులకు పడుతుందో లేదా అని అడిగితే సర్కారు నుంచి సమాధానం లేదు! చైతన్యవంతమైన తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ సర్కారు ఎత్తులను నక్కజిత్తులను తిప్పికొట్టాలి! గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులకు గల్లా పట్టి నిలదీయాలి..! నిన్న ఎన్నికల్లో చెప్పిన మాటలేంటి.. ఇప్పుడు చేస్తున్న మాయలేంటని మంత్రులను ఎమ్మెల్యేలను నిగ్గదీసి ప్రశ్నించాలి! రైతుల ఆకాంక్ష ఏంటో.. అభిప్రాయం ఏంటో తెలిసేలా సెగ పుట్టించాలి! మౌనంగా వుంటే దగా పడతాం..! నోరు విప్పకుంటే అన్యాయమైపోతాం..! సాధించుకున్న పెట్టుబడి హక్కు గంగలో కలిసిపోతుంది! మీతో కలిసి మేము నడుస్తాం..! మీ ఆందోళనకు అండగా వుంటాం..! నమ్మించి నట్టేట ముంచే వంచన చేయడానికి చూస్తున్న కాంగ్రెస్ ను పల్లెల్లో దంచికొడదాం..! కొట్లాట మనకు కొత్తగాదు, బీఆర్ ఎస్ అంటే.. భారత రైతు సమితి..! రైతుకు కేసీఆర్ సర్కారు ఇచ్చిన రక్షణ కవచాలను కాంగ్రెస్ ప్రభుత్వం కబళిస్తుంటే చూస్తూ వూరుకోం..!

మేలుకో.. తెలంగాణ రైతన్న! జై కిసాన్..జై తెలంగాణ!

## వీఆర్వో వ్యవస్థ మళ్లీ ఏర్పాటు చెయ్యాలి

- టిజిటిఎ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధ డిమాండ్-- రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రమేష్ పాక
- తెలంగాణ టిజిఆర్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు బి. రాంరెడ్డి-- టిజిటిఎ ఉమ్మడి మెదక్ జిల్లా కమిటీ ఎన్నిక-- తెలంగాణ ఉద్యోగుల జెఎసి చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో టిజిటిఎ ఏర్పాటు

**పటాన్చెరు / డిసెంబర్ 22 / తెలంగాణ వీణ :**

క్రీస్తు శకం రాజుల కాలం నుండే రెవెన్యూ వ్యవస్థ ఉన్నదని టిజిటిఎ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధ అన్నారు. శనివారం రోజు పటన్ చెరు డివిజన్ లోని జీఎమ్ఆర్ కన్వెన్షన్ సెంటర్ లొ టిజిఆర్ఎస్ఎ రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. 30 వేల మంది విఆర్వో, విఆర్ఎ లను గత ప్రభుత్వం తొలిగించిందని కొంత మందిని ఇతర శాఖలకు బదిలీ చేసి రెవెన్యూశాఖ లొ క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న వారి మనుగడ లేకుండా చేసిందని దుయ్యబట్టారు. ప అన్యాయం గా వి ఆర్ ఏ లను గెంటి వేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇతర డిపార్ట్మెంట్లో పని చేసుకుంటూ అక్కడ అవమానాలు పడుతున్నారని అన్నారు. ఈరోజు ఈ సమావేశం చూస్తుంటే మళ్లీ మా రెవెన్యూ వ్యవస్థకు మంచి రోజులు వచ్చాయని ఆమె అన్నారు. ముఖ్యంగా 61 ఆ పైన విఅరెఎ లకు జరుగుతున్న అన్యాయం గురించి మాట్లాడారు. మా బాధంతా మీ కోసమే ఎన్ని జిల్లాలు తిరిగినా కూడా మేమంతా మీకోసమే పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. తాము ఎక్కడ మాట్లాడినా, ఏ స్టేజి మీద ఉన్న, ఏ వేదిక పై ఉన్న, ఎక్కడ ప్రెస్ మీట్ పెట్టిన 61 విఆర్ఎ గురించి మాత్రం గట్టిగా మాట్లాడుతున్నాం అని అన్నారు. ఇప్పటికైనా మన రెవిన్యూ వ్యవస్థ యొక్క ప్రభావాన్ని తెలుసుకోవాలని తెలిపారు. భూమిశిస్తూ ఉన్నప్పటి నుంచి మనము భూములను లెక్కేసినం, సర్వే చేసినం ఏ రైతుకు ఎంత భూమి ఉంది అని లెక్కలు రాసినం అని వి ఆర్ ఓ, వి ఆర్ ఎ గురించి ప్రస్తావించారు. పేద రైతు ఎవరు, పెద్ద రైతు ఎవరు ఎవరికి సంక్షేమ ఫలాలు అందాలి అని మనమే చూసినం అని అన్నారు. గత గవర్నమెంట్ వల్ల రెవెన్యూ డిపార్ట్మెంట్లో వచ్చినటువంటి అలజడి వల్ల ముఖ్యంగా నష్టపోయింది పేద ప్రజలే అని అన్నారు. ఎందుకంటే ఒక సామాన్య రైతు కావచ్చు, ఒక పేద రైతు కావచ్చు, పేద వర్గాల ప్రజలు కావచ్చు వాళ్లకి ఏదైనా అన్యాయం జరిగితే మొట్ట మొదట ఒక సహాయం కోసం ఒక రెవెన్యూ విఆర్ఎ దగ్గరికి వెళ్లేవారని గుర్తు చేశారు. ప్రజలు తాను ఎ పరిస్థితుల్లో ఉన్నాను తనకు ఎలిజిబిలిటీ ఉందా అని విఆర్వోనె అడిగే వారని చెప్పారు. గవర్నమెంట్ స్కీమ్ తమకేమైన వస్తాయా, ఇల్లు వస్తుందా, రేషన్ కార్డులు కొత్తగా వస్తున్నాయా అని మొట్ట మొదట ఒక విఆర్ఎ దగ్గరికి పోయి ప్రజలు సహాయం అడుగుతారని గుర్తు చేశారు. ఎమ్మార్వోలకు వీఆర్వోల ద్వారా చాలా వరకు సహాయం తీసుకొని నోటీసులు ఇవ్వడం జరిగేదని చెప్పారు. మొదటగా గ్రామాల్లో విఆర్వోలే ఎంక్వయిరీలు పూర్తి చేసేవారని గుర్తు చేశారు. విఆర్వోలని మళ్ళీ బ్యాక్ తీసుకురావాలి వీఆర్ఏలు ఇతర డిపార్ట్మెంట్లో పోయినవారు వాపసు రావాలని అన్నారు. అనంతరం టిజిఆర్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు బి.రాంరెడ్డి టిజి ఎ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ పాక లు పాల్గొని ప్రసంగించారు. ఈ సంఘము యొక్క ముఖ్య ఉద్యేశం రెవెన్యూ శాఖను కాపాడు కోవడానికే నని స్పష్టం చేశారు. డిప్యూటీ కలెక్టర్ల సంఘము రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ ఉద్యోగుల జెఎసి చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఈ సంఘము పనిచేస్తుందని వివరించారు. ఈ సమావేశం పలువురు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బంది మాట్లాడుతూ వారు ఎదురుకొంటున్న సమస్యలగురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా కమిటీని ప్రకటించారు. అనంతరం కొత్తగా ఎన్నికైన వారిని శాలువలతో సన్మానించారు. ఇంకా విఆర్వోలు, తహశీల్దార్ లు వివిధ రెవెన్యూశాఖ సిబ్బంది భారీ ఎత్తున పాల్గొన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# తుకారాం గెట్ లో అంబేద్కర్ జ్ఞాన మాల

**తెలంగాణ వీణ హైదరాబాద్**

దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో అదివారం నాడు అంబేద్కర్ కు రెండవ వారం జ్ఞాన మాల కార్యక్రమం నిర్వహించారు. డిబిఎఫ్ సిటి కన్వీనర్ ఉమక్క అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి జ్ఞాన మాల వేశారు. ఈ సందర్భంగా ఉమక్క మాట్లాడుతూ అంబేద్కర్ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఐశ్వర్య, భవాని తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆటో చక్క శ్రీనును సన్మానించిన హెచ్ బి కాలనీ కార్పొరేటర్

**తెలంగాణ వీణ, కాప్రా :**

హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ రోడ్డులో ఏర్పాటు చేసిన సి సి కెమెరా, మైక్ ను ప్రారంభించిన హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ జరరిపోతుల ప్రభుదాస్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతు స్వచ్ఛ ఆటో డ్రైవర్ చక్క శ్రీను తన సొంత ఖర్చులతో వీటిని ఏర్పాటు చేయడం అభినంద నియమని,చక్క శ్రీను ను శాలువాతో సత్కరించారు,ఇక్కడే కాకుండా బహిరంగ ప్రదేశాల్లో మరియు ప్రధాన రహదారుల ప్రక్కన ఎవరు కూడా చెత్త వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రజలు అందరూ ఇంట్లోని చెత్తను స్వచ్ఛ ఆటోలకే వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ శానిటేషన్ సుపర్వైజర్ సుదర్శన్, జవాన్ యాదగిరి ,%ూఖీూ% సాయి గోవర్ధన్ రెడ్డి మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు



## అల్లు అర్జున్‌కు అండగా కేంద్రమంత్రి బండి సంజయ్..

### నువ్వేమైనా పరామర్శించావా అని రేవంత్ రెడ్డిపై ఫైర్

సినీ ఇండస్ట్రీపై సీఎం రేవంత్ రెడ్డి పగబట్టారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. అనవసరంగా అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారని మండిపడ్డారు. సంధ్య థియేటర్ ఘటనలో మహిళ మృతిచెందడం బాధాకరమని అన్నారు. ఆ విషయాన్ని అందరూ ఖండించారని తెలిపారు. మృతురాలి కుటుంబానికి అందరూ బాసటగా నిలిచారని చెప్పారు. శ్రీతేజ్ కోలుకోవాలని అంతా కోరుకుంటు న్నారని పేర్కొన్నారు. ఎంఐఎంతో కలిసి సినిమా లెవల్‌లో సీఎం రేవంత్ రెడ్డి కట్టు కథ అల్లారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. సమస్య ముగిసిన తర్వాత కూడా ఎంఐఎం సభ్యుడితో సీఎం మళ్లీ లేవనెత్తారని చెప్పారు. పక్కా ప్లాన్ ప్రకారం అసెంబ్లీ వేదికగా సినీ ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర చేశారని ఆరోపించారు.





## వివాహ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ దత్తాత్రేయ

**తెలంగాణ వీణ, హైదరాబాద్..**

మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్స్ లో భాజపా మహిళా మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి భీమ్సేన్ మూర్తి దంపతుల కుమారుడు సౌరబ్ రోషినిల వివాహ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. ఈ వేడుకలకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ తో పాటు లక్ష్మణ్ ,నగేష్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.








## కన్నుల పండువగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ....

### అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఆంధ్రపు శ్రీనివాస్, పాకస్వామి,స్వామి కృష్ణ, మహేందర్

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

గురుస్వామి ఆంధ్రపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నల్లకుంట డివిజన్ శ్రీ సాయిరెసిడెన్సీలో అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని వెంకట్రెడ్డి గురుస్వామి చే కన్నుల పండువగా నిర్వహించారు. గణపతి హెూమంతో పూజ కార్యక్రమంతో ప్రారంభమై అయ్యప్పస్వాముల నామస్మరణలతో ఖర్కానలైన్ ప్రాంతమంతా సాయంత్రం వరకు కొనసాగింది. ఈ ఆయ్యప్పపూజలో రాము, సాయికుమార్ గురుస్వామి, స్వాతి, ప్రణీత, భోగస్వామి, పాక స్వామి, నాగులు, స్వామి కృష్ణ, మహేందర్, రమేశ్, ఆంధ్రపు రాజు, రాంబాబు, లక్ష్మీనారాయణ,చారి,వెంకట్రెడ్డి, సత్యనారాయణ, ఆయ్యప్పస్వాములు హాజరై అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు.



## కమల మెమోరియల్ హైస్కూల్లో కమలాస్ లిటిల్ జంగల్ సఫారి పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించాము

### :స్కూల్ కరస్పాండెంట్ రిజ్వాన్ అన్సారి

**తెలంగాణ వీణ/నాచారం:**

భూమి మీద అంతరించిపోయిన జంతువుల గురించి పరిచయం చేయడం కోసం కమల మెమోరియల్ హైస్కూల్లో డైనో వరల్డ్ క్రియేట్ చేయడం చేశారు.అలాగే ఎడారిలో కూడా జంతువులు ఉంటాయని తెలియజేయడం కోసం డెసర్ట్ అనే కాన్సెప్ట్ తో ఎడారి జంతువుల గురించి తెలియజేశారు.పక్షులలో చాలా రకాల జాతులు ఈ రోజుల్లో కనిపించడం లేదు మనం వాడుతున్న సెల్ ఫోన్ వాడడం వల్ల మనం చేస్తున్న పొల్యూషన్ వల్ల చాలా పక్షులు కనుమరుగైపోయి ఇప్పుడు పక్షుల జాతి అంతరించిపోయే స్థాయికి దిగజారిపోయింది కాబట్టి ఏ పక్షులు మన దగ్గర ఉన్నాయి అనేది కూడా పరిచయం చేయడానికి పక్షుల కాన్సెప్ట్ తీసుకున్నామో అలాగే చిన్నపిల్లలకి ఇష్టమైనటువంటి పెట్టనిమాల్స్ వ్యవసాయానికి ఉపయోగపడే డొమెస్టిక్ అనిమల్స్ అలాగే నీళ్లలో ఉండేటువంటి జంతువులను పరిచయడం కోసం వాటర్ అనిమల్స్ అని ఎండేంజర్ అనిమల్ అని ఇలా రకరకాల కాన్సెప్ట్ అనిమల్స్ అన్నింటినీ పరిచయం చేశారు అలాగే కొంచెం ఎంటర్టైన్మెంట్ కోసం పిల్లలకి పువ్వుల పాటలు తొమ్మిదేళ్ల పాటలు జంతువుల పాటలు నృత్య రూపంలో ప్రదర్శన చేసి అందరిని అలరించారు.












# హెచ్ఎండిఏ మేడిపల్లి లేఔట్ స్థలాలు కబ్జా కాకుండా చర్యలు చేపట్టాలి...

### హెచ్ఎండిఏ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎంపల్లి పద్మా రెడ్డి, హేమంత్ కుమార్





**తెలంగాణవీణ , మేడిపల్లి :**

హెచ్ఎండిఏ మేడిపల్లి లేఔట్ చుట్టూతా ఫెన్సింగ్ కంచెను ఏర్పాటు చేసి విలువైన స్థలాలు కబ్జా గురికాకుండా హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ చర్యలు చేపట్టాలని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎంపల్లి పద్మా రెడ్డి, హేమంత్ కుమార్ లు కోరారు.ఆదివారం హెచ్ఎండి మేడిపల్లి లేఔట్ లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు కుటుంబాలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి సిపిఆర్ఐ పర్వతాపూర్ 60 ఫీట్ల అప్రోచ్ రోడ్డు సమస్యకు పరిష్కారం చూపి నిర్మాణం జరిగేలా యుద్ధ ప్రాతిపదిక పైన చర్యలు చేపట్టాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.లేఔట్ లో జరుగుతున్న అభివృద్ధి పనులలో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలతోనూ అధికారుల పర్యవేక్షణలో జరగాలని వారు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, దిలీప్, సంతోష్ రెడ్డి, సాంబశివరావు, సతీష్, మహేష్, వెంకట్ రెడ్డి,హేమంబర్, ప్రదీప్, గుప్త, జీవన్, రోహిత్, వీరేందర్, జగదీష్, జయప్రకాష్ మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



23 సోమవారం, డిసెంబర్ 2024

తెలంగాణ వీణ

హైదరాబాద్

## ఎమ్మెల్యే ఓ లక్ష్మితనయుడి వివాహ వేడుకల్లోజర్నలిస్టు సంఘాల నేతలు

**జన్నారం 22 డిసెంబర్ (తెలంగాణ వీణ )**

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారి తనయుడు కోవ సాయినాథ్ వివాహ వేడుకలు ఆదివారం రోజున హైదరాబాద్ లోని సప్త కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ( టి యు డబ్ల్యూ జె) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ , బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా, ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ అధ్యక్షుడు,బిఆర్ఎస్ నాయకులు ఎండి అహ్మద్, బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ నిసార్, ఎండి ఇమ్రాన్, శహబాజ్ పాత్రికేయుడు మెకల శ్రీనివాస్ , పలువురు నూతన వధూవరులను కలిసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



## నియోజకవర్గంలోని సమస్యలన్నీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గాలికి వదిలేశారు..

### - కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**తెలంగాణ వీణ కమలాపూర్**

కమలాపూర్ మండల కేంద్రంలోని ఆదివారం రోజున హనుమకొండ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో పర్యటించారు .ఈ సందర్భంగా అంబాల గ్రామంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గ సమస్యలను గాలికి వదిలేసారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎటువంటి సమస్యలు వచ్చిన తాను ఎల్లప్పుడూ కార్యకర్తల వెంట ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దేశినీ ఐలయ్య గౌడ్, అరుకాల వీరేశలింగం, భగవాన్ రెడ్డి, రాజేశ్వరరావు, శ్యాంసుందర్ రెడ్డి, హనుమాన్ ప్రసాద్ , వెంకన్న, సలీం, డైరెక్టర్స్ శివ ,కృష్ణ ,శ్రీధర్, బిక్షపతి ,కిన్నెర కృష్ణ, వెంకటేశ్వర్లు, శివ, శ్రీనివాస్, కుమ్మరి కృష్ణ ,దేశిని ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....



## యాచారంలో బిజిఆర్ పేస్ 2 వెంచర్ ఓపెనింగ్

**ఇబ్రహీంపట్నం, 22 డిసెంబర్ తెలంగాణ వీణ**

రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్నటువంటి యాచారం హైవే పైన గ్రీన్ సిటీ బిజిఆర్ డిటిసిపి లేఅవుట్ వెంచర్ ని ఘనంగా ప్రజ్వల్ వెలిగించి ప్రారంభించడం జరిగింది. అందరికీ అందుబాటులో కొనే విధంగా ఉన్నాయని ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రమాదేవి జగదీష్ తెలిపారు. ఇట్టి ఇన్వెస్ట్ మెంటులో పెడితే సాధారణ ప్రజలకు డబ్బు సంపాదించుకునే మార్గాన్ని ఇస్తుందని పైసా పైసా కూడబెట్టి డబ్బుని దుబారా చేయకుండా ల్యాండ్ పైన ఇన్వెస్ట్మెంట్ పెడితే స్వచ్ఛందంగా ఎదిగేవిధంగా తోడ్పడుతుందని ఆయన తెలిపారు. ఇక్కడ ఉన్నటువంటి ప్లాట్లు అతి తక్కువ ధరకు కైవసం చేసుకునే విధంగా ఉన్నాయని సాగర్ హైవేకు పక్కనే ఉన్న బిజిఆర్ వెంచర్ వినియోగదారులు ఉపయోగించుకునే విధంగా ఉన్నాయని ఆయన అన్నారు. అదే కాకుండా ప్రజలు ఎంతో మక్కువ చూపుతున్నారని రమాదేవి జగదీష్ తెలిపారు. భూమిపై పెట్టిన డబ్బు క్రమేనా మూడంతలు పెరిగే విధంగా ఉంటుందని మనిషి ఎదుగుదలకు తోడ్పాటు సూచిస్తుందని వెంచర్ డైరెక్టర్ రమాదేవి జగదీష్ తెలిపారు. ఈరోజు బుకింగ్ చేసుకున్న వారికి మూడు బహుమతులుగా ప్రకటించారు చంద్రమౌళి (48 ప్లాట్ నెంబర్ )వారు ఒక గుంట ల్యాండ్ అగ్రికల్చర్ భూమిని మొదటి బహుమతిగా గెలుచుకున్నారు ఇక లక్ష్మీ ప్రసన్న ( 70 ఫ్లాట్ నెంబర్ ) హోండా యాక్టివా బండిని రెండవ బహుమతిగా గెలుచుకున్నారు ఇక మూడవ బహుమతిగా ప్లాట్లు బుక్ చేసుకున్న వారికి గోల్డ్ కాయిన్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మేడి పాపన్న, రమేష్ గౌడ్, బాలరాజ్, సత్యనారాయ, విజయ నిర్మల, మంజుల, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ మానవాళికి యేసే ఆదర్శం

### - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**తెలంగాణ వీణ డిసెంబర్ 22 కల్వకుర్తి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున క్రైస్తవులందరికీ క్రిస్మస్ విందు కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి పట్టణంలో పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎస్ ఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి క్రిస్మస్ విందు కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ క్రైస్తవ సోదరీ సోదరమణు లందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు డిసెంబర్ 25న ప్రపంచ దేశాలు జరుపుకునే అతిపెద్ద పండుగ ఈ క్రిస్మస్ ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టడం సంతోషంగా ఉందని క్రీస్తు జననం ప్రపంచ మానవాళికి శుభ సూచకం హిందూ ముస్లిం క్రిస్టియన్ మతాలు వేరైనా మనుషులంతా మనము ఒకటేనని ముఖ్యంగా యువత చెడు మార్గంలో నడుస్తున్నారని గంజాయి డ్రగ్స్ కు మత్తు కు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు వాటికి దూరంగా ఉండి కుటుంబంతో సంతోషంగా ఉండాలని క్రైస్తవుల సమస్యలను పరిష్కారం చేస్తానని తెలియజేశారు అనంతరం రెవరెండ్ రాజు పాస్టర్ క్రిస్మస్ సందేశం ఇస్తూ మానవుడు ఎన్నో రకాలుగా పాపాలు చేస్తూ నాకు నేనే గొప్ప అని విర్రవీగుతూ జీవిస్తున్నాడు చంద్ర మండలం మీద నడిచినటువంటి అనుభవం నీకున్న ఏదో ఒక రోజు ఈ భూమిని విడిచిపెట్టి వెళ్ళవలసిందే నీవు ఎంత ఆరోగ్యంగా కనపడిన ఎంత మంచిగా మాట్లాడినా ఇప్పుడే బాగా ఉండి బాగ డాన్స్ చేశాడు ఇప్పుడే మంచిగా నడిచాడు మాట్లాడాడు ఇంటికి పోయిన తర్వాత హార్ట్ ఎటాక్తో చనిపోయాడు ఇలాంటి ఎన్నో అంతుచిక్కని రోగాలు సెల్ఫోన్ మాయలో కనీసం కొన్ని సార్లు భార్య భర్తలు ఎదురెదురుగా ఉన్నా భర్తతో మాట్లాడకుండా వాట్సాప్ లో మెసేజ్ పెడుతుంది భార్య భర్తల్లో సమాధానం లేదు ఎక్కడ చూసినా కులం మతం అనే దానిమీద కొట్టుకు చస్తున్నారు ఈ భూమి మీదికి యేసు ఎందుకు వచ్చాడంటే సమస్త మానవాళి పాపముల విముక్తి కొరకు ఏసుక్రీస్తు జన్మించాడు ఏసు అంటే రక్షకుడు అనగా రక్షణ ఏ దేశము ఏ రంగు ఏ రూపు ఏ భాష ఏ జ్ఞానము ఏ పేదవాడు ధనికుడు అని తేడా లేకుండా భూమి మీద పుట్టిన ప్రతి ఒక్కరికి ఆయన రక్షణ ఇవ్వడానికి వచ్చాడు క్రిస్మస్ అంటే దేవుడే మనిషిగా మనుషులతో జీవించడానికి వచ్చినటువంటి రోజు అదే క్రిస్మస్ ఈ సందర్భంగా ఏసుక్రీస్తుని అందరు తెలుసుకోవాలని తెలియజేశారు అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి నాయకులను అధికారులను అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్ కుమార్ కాయితి విజయకుమార్ రెడ్డి జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు కౌన్సిలర్ ఏజస్ అలీ మార్కెట్ డైరెక్టర్ రమ కాంత్ రెడ్డి మసూద్ కౌన్సిలర్ ఎజాస్ ఆలీ చంద్రకాంత్ రెడ్డి శేఖర్ సుధాకర్ క్రిస్టియన్స్ పాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎస్ ఆర్ ప్రసాద్ జనరల్ సెక్రెటరీ దేవపుత్ర పాస్టర్స్ రెవరెండ్ రాజు జోసప్ ఆనంద్ ఆర్గనైజర్స్ యోహాన్ జయ కుమార్ శ్రీకాంత్ క్రిస్టియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు శుభాకాంక్షలు

### - యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్

**ఇబ్రహీంపట్నం, 22 డిసెంబర్ తెలంగాణ వీణ**

రంగారెడ్డి జిల్లా, ఈరోజు యాచారం మండలం హెడ్ క్వార్టర్ లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఎన్నుకోబడిన మస్కు నరసింహ, గులాం అక్బర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జయప్రకాష్ వారికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ యాచారం గ్రామ శాఖ శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, బిసి సెల్ అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్, యాచారం గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మస్కు అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## అమెరికాలో మాదన్నపేట గ్రామానికి చెందిన విద్యార్థి మృతి..

### కుటుంబ సభ్యులను పరామర్శించిన వొడితల ప్రణవ్

**తెలంగాణ వీణ కమలాపూర్**

కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన బండి రాజయ్య కుమారుడు బండి వంశీ గత సంవత్సరం ఉన్నత చదువుల కోసం అమెరికాలో ఎమ్మెస్ చదివేందుకు వెళ్ళాడు.కాంకోర్డియా సెయింట్పాల్వి విశ్వవిద్యాలయంమాగ్నోలియా ట్రైల్ ఈడెన్ ప్రేరీ, ఆప్ట్ 206, మిన్నెసోటా లొ ఉంటున్నాడు.అమెరికా వెళ్ళిన వంశీ శనివారం రోజున రాత్రి తాను ఉంటున్న అపార్ట్మెంట్ కింద సెల్లార్లో కారులో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.ఇట్టి విషయం ఆదివారం వారితల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జివొడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు .ప్రభుత్వపరంగా తొందరగా మృతదేహం రప్పించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని కుటుంబానికి భరోసా కల్పించారు.





## గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ ఘనంగా 137 వ జయంతి

**నెక్కొండ 22 డిసెంబర్ తెలంగాణ వీణ**

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ లో గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 137 జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ మాంకాల యాదగిరి రామాంజన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సమక్షంలో పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ శ్రీనివాస రామాంజన్ 22 డిసెంబర్ 1887 వ సంవత్సరం లో కోమలతమ్మాల్ కుప్పుస్వామి దంపతులకు జన్మించారు. శ్రీనివాస రామాంజన్ అతి చిన్న వయసులోనే అపారమైన మేధస్సుతో ప్రపంచ శిఖరాలపై భారతదేశం కీర్తిని చాటి చెప్పిన మేధావి అని 3900 గణిత సమీకరణాలను కనుగొన్నారని అందుకే మన దేశం ప్రతి సంవత్సరం ఆయన జన్మదినమును గణిత శాస్త్ర దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. కావున విద్యార్థులందరూ రామాంజన్ ను ఆదర్శంగా తీసుకొని గణిత శాస్త్రంలో నైపుణ్యతను పెంపొందించుకొని శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన గణిత ఫార్ములాల చార్టులో నైపుణ్యత కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినేషన్ ఇంచార్జి కర్ణాటి ఉష, అడ్మిషన్ ఇంచార్జి కంటే సంధ్యారాణి, టీచర్స్ శ్రీధర్, రాజ్, కల్యాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# ప్రచారంలో దూసుకెళ్తున్న బీ ఆర్ టీ యు మిత్ర పక్షాలు?

- RU & ప్రధాన ప్రతి పక్షం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న కార్మికులు...
- బదిలీ లను మోసం చేస్తున్న RU నాయకులు..
- గత 13 వేతన ఒప్పందాలలో కార్మికులకు అన్యాయం జరిగిందని ఆరోపణలు..
- మూడో ప్రత్యామ్నయం కోసం ఎదురు చూస్తున్న కార్మికులు..

**తెలంగాణ వీణ : పినపాక నియోజకవర్గ ఇన్చార్జ్.**

సారపాక - రెడ్డి పాలెం - బూర్గంపహాడ్ త్వరలో ఐటీసీ భద్రాచలం యూనిట్ లో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో భాగంగా బీ ఆర్ టీ యు మిత్ర పక్షాల నాయకులు అన్నీ గ్రామాలు పూర్తి చేసుకొని చివరిగా ఆదివారం నాగినేని ప్రోలు రెడ్డి పాలెం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం మొదలుపెట్టారు..ప్రతి ఒక్క కార్మికుడి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు...కార్మికులు ఉదయం నుండి పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం జయప్రదం చేశారు..ప్రధాన ప్రతి పక్షం చేయలేని పనిని మూడో స్థానంలో ఉన్న బీ ఆర్ టీ యు మిత్ర పక్షాలు చేస్తున్నాయి అని కార్మికులు అంటున్నారని అన్నారు...మేము గెలిస్తే కార్మికులకు వంద శాతం మెడికల్ స్కీమ్ వర్తింప చేస్తామని మిని మ్యాని ఫెస్టో కి సంబందించిన కరపత్రాలు పంపిణీ చేశారు.

గత పద మూడు వేతన ఒప్పందాల్లో కార్మికులకు జరిగిన అన్యాయం గురించి స్వయంగా కార్మిక కుటుంబాలు చర్చించు కుంటున్నాయని తెలిపారు..త్వరలో జరిగే ఎన్నికల్లో మూడో స్థానంలో ఉన్న బీ ఆర్ టీ యు మిత్ర పక్షాల కు ఓటు వేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

గత నలభై నాలుగు సంవత్సరాల కంపెనీ చరిత్రలో ఆరు సార్లు టీ ఎన్ టీ యూ సీ,ఏడు సార్లు ఐ ఎన్ టి యు సీ యూనియన్లు ఆధిపత్య పోరు , బల నిరూపణ తప్ప కార్మికులకు సంబంధించిన చిన్నపాటి మౌలిక స్థితిని కూడా బాగుపర్చలేక పోయాయి అని...ముఖ్యంగా మెడికల్ స్కీమ్ కు సంబంధించి మారుతున్న కాలానికి అనుగుణంగా చిన్నా,చితక మార్పులు చేస్తున్నారే తప్ప కార్మిక కుటుంబాలకు మెడికల్ భరోసా ఇవ్వకపోవడం ఇరు సంఘాల అసమర్థతకు నిదర్శనం అని అన్నారు.. పై పెచ్చు గరిష్టంగా పద మూడు లక్షల రూపాయల లోపాయకరంగా మెడికల్ స్కీమ్ ను రాస్తూ..వంద శాతం మెడికల్ ఫ్రీ అని ప్రచారం చేసుకుంటూ...తామేదో అద్భుత కల్పనను సృష్టిచామని అన్నట్లుగా వ్యవహరించిన వీరి తీరు... ఒక్క కార్మికుడుకు క్యాన్సర్ కి బలై నందుకు అట్టి విషయం బయటకు వస్తే గాని కార్మికులకు తెలియలేదు వీరు చేసిన డొల్ల మెడికల్ స్కీమ్.అని..కార్మికులకు ఇప్పటికే గ్రహించారన్నారు.

దీనిని దృష్టిలో ఉంచుకుని మారుతున్న కాలానికి అనుగుణంగా కార్మిక కుటుంబ సమేతంగా అన్నీ రకాల వ్యాధులకు, పూర్తి శరీరానికి వంద శాతం ఉచితంగా మెడికల్ అందిస్తామని మొట్ట మొదటి ప్రాధాన్యతను మెడికల్ స్కీమ్ అందిస్తూ బీ ఆర్ టీ యూ, సీ ఐ టీ యూ, ఐ ఈ యూ,మరియు బహుజన సంఘాల సంయుక్తంగా ఈ సారి మెడికల్ స్కీమ్ కు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.. విద్యా ప్రమాణాల విషయంలో ఉన్నత ప్రమాణాలతో పోటీ ప్రపంచంలో నెగ్గే విధంగా నాణ్యమైన విద్యను అందించే క్రమంలో స్కూల్ నీ సమూల ప్రక్షాళన చేస్తూ నాణ్యమైన విద్యను విద్యార్ధులకు సాధించి తీరుతాం..





### ప్రస్తుత బదిలీలకు హామీ

ప్రస్తుత బదిలీలకు భవిష్యత్తులో జరగబోవు రిక్రూట్ మెంట్ నందు సీనియారిటికి ప్రాతినిధ్యం ఇస్తూ...ఎటువంటి షరతులు,ఖర్చులు లేకుండా నిష్పక్షపాతంగా బదిలీ కార్మికులకు పర్మినెంట్ ను సాధిస్తాం..అదే విధంగా పర్మినెంట్ కార్మికుల సహోదరులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న %జు% 3 గ్రేడ్ క్వార్టర్స్ కోరుకున్న ప్రతి కార్మికుడికి సాధించి తీరుతాం..మరియు కార్మికుల ప్రమోషన్ పాలసీని ఓటు బ్యాంక్ రాజకీయాలకు ఎమోషన్ పాలసీకి స్వస్తి పలుకుతూ..ప్రతి కార్మికుడు భవిష్యత్ లో గ్రేడ్ టైమ్ ను నష్ట పోకుండా టైమ్ బాండ్ పాలసీని సాధించి తీరుతాం అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు జీవో నెంబర్ 51ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

**కొల్లూరి ఆంజనేయులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్**

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మూటకొండూరు మండల మండల కేంద్రంలో ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో. గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల జనరల్ బాడీ సమావేశం బోగారం వీరస్వామి బొట్ల గణేష్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని కొల్లూరి ఆంజనేయులు మాట్లాడుతూ,జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కేటగిరీల వారీగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్మికుల బకాయి వేతనాల కోసంప్రభుత్వం బడ్జెట్ కేటాయించినప్పటికీ గ్రామ పంచాయతీలలో కార్మికులకు అందలేదని ఆరు ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను అందించాలని వేతనాలు సరైన సమయంలో అందక కుటుంబాల పోషణ భారమై అప్పులు చేసి బ్రతకాల్సిన పరిస్థితి వస్తుందని బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే కార్మికుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో కనీస వేతనం మీద తీర్మానం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ శాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు.అనంతరం నూతన కమిటీ 23 మందితో ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షుడిగా ఆడేపు ఇస్తారి.అధ్యక్షుడిగా గోసంగి పరమేశ్వర్ ఉపాధ్యక్షుడు మారబోయిన అశోక్ కాసగళ్ల రవి ప్రధాన కార్యదర్శి బోగారం వీరస్వామి సహాయక కార్యదర్శి గంధం వల్ల నరసింహ పల్లె మనమ్మ,కోశాధికారి బొట్ల గణేష్,కందుల సుదర్శన్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్ల అరుణ గిరిబోయిన పెద్దలు అంజయ్య సర్వయ్య యాదయ్య,కిష్టయ్య,శంకరయ్య,లక్ష్మీ నరసయ్య, తిరుమలమ్మ విట్టల్ సైదా తదితరులు పాల్గొన్నారు.



# దోపిడి, పీడనపై రాజీలేని పోరాటాలు చేసిన పార్టీ సిపిఐ ......

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 22, తెలంగాణ వీణ**

దేశం లో దోపిడీ, పీడన పై రాజీలేని పోరాటాలు చేసిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ లో సిపిఐ శత వసంతాల ఉత్సవాల సన్నాహక సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లా తూ దేశంలో సామ్య వాద విలువల భావజాలంతో ఏర్పాటైన రాజకీయ పార్టీ సిపిఐ నే అన్నారు. 1925 డిసెంబర్ 26వ తారీఖున ఆవిర్భవించిన నాటి నుండి పేద, నిమ్న, కార్మిక కర్షక వర్గాల సమస్యలపై ఉద్యమ రూపాలతో వారి వెన్నంటి ఉండి పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. అందుకే కమ్యూనిజం అజేయం దానికి మరణం లేదన్నారు. ఈ నెల 26న సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామాన సిపిఐ జెండాను ఎగురవేసి ఉత్సవాలు చేయాలని, అలాగే సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఐ నాయకులు ర్యాలీ నిర్వహించి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ నెల 30న సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 వసంతాల పూర్తయిన సందర్భంగా నల్లగొండ లోని ఎన్జీ కాలేజ్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో పాటు రాష్ట్ర సిపిఐ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# వరద నీరు చెరువులో కలిసిసేలా చేయండి

**కోరుట్ల తెలంగాణ వీణ**

కల్లూరు గ్రామ శివారులోని కాలనీలో వర్షాకాలంలో వచ్చు వరద నీటి సమస్య గురించి కాలనీలోనే సేఫ్టీ ట్యాంకు డ్రైనేజీ సమస్య గురించి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కు వినతి పత్రం అందజేశారు కల్లూరు గ్రామ శివారులోని ప్రెస్టేజ్ పార్కు కాలనీలో సుమారు 50 కుటుంబాలు రెండు వందల మంది నివసిస్తున్నారు. ఇండ్లలోకి ప్రతి వర్షాకాలంలో పైనుండి గుట్టలు వ్యవసాయ భూముల నుండి ఉధృతమైనటువంటి వరద ప్రవాహం వచ్చి కాలనీ మొత్తం జలమయం అవుతుంది గత రెండు సంవత్సరాలుగా ఇట్టి ఇబ్బందిని కాలనీవాసులందరం ఎదుర్కొంటున్నాము కావున ఇట్టి వర్షాకాలపు నీటిని చెరువులోనికి మళ్ళించడానికి రోడ్డుకు ఇరువైపులా పెద్దదైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి అట్టి వర్షపు నీరుని కాలనీకి రాకుండా చూడాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పిస్తున్నట్లు తెలిపారు అలాగే డ్రైనేజీ సెప్టిక్ ట్యాంక్ సౌకర్యం కాలనీలోని ప్రతి ఇంటికి కలదు ఇట్టి సెప్టిక్ ట్యాంక్ డ్రైనేజీ వాటర్ కాలనీ నుండి బయటకు వెళ్లడానికి మార్గం లేకుండా ఉందని అందువల్ల అక్కడి వాతావరణం మొత్తం దుర్గం దంతో కలుషిత మగుతున్నది దుర్గంధం దుర్వాసనతో ఏరియా మొత్తం దోమలు తయారై కాలనీలో చాలామందికి జ్వరాలు ఇతరత్రా వ్యాధులు వ్యాపిస్తున్నాయి అలాగే నిత్యం కాలనీకి చెత్త బండి పంపించి ఎలాంటి తడి పొడి చెత్త అక్కడ జమ కాకుండా చేస్తూ రెగ్యులర్గా కాలనీని శుభ్రంగా ఉంచగలరని కోరుతున్నాం కావున ఇట్టి డ్రైనేజీ వ్యవస్థను కాలనీ నుండి బయటకు తీసుకెళ్లి దగ్గరలోని ఏదైనా ప్రదేశంలోకి పంపే ఏర్పాటు చేయగలరని ప్రెస్టేజ్ పార్క్ కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా

# శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**తెలంగాణ వీణ ఆలేరు మండలం డిసెంబర్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో బ్రహ్మశ్రీ పాలెం మనోహర శర్మ , సారాబ్ లక్ష్మణ్ , మొరిగాడి వెంకటేష్ గురు స్వాముల ఆధ్వర్యంలో మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత, డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి 18 వ మహా పడిపూజను అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు. ముందుగా పట్టణ కేంద్రంలో దుర్గామాత ఆలయం నుండి హరిహరపుత్ర అయ్యప్ప ఆలయ నిర్మాణం వరకు పంబారటు అయ్యప్ప నామస్మరణంతో ఊరేగింపు నిర్వహించారు. గణపతి పూజ, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజ, కలశపూజ, అమ్మవారి పూజ, అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు, ఆభరణాల ఊరేగింపు ,నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో ఆలేరు పట్టణ ప్రాంతమంతా మారుమోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, మాజీ ఏఎంసి డైరెక్టర్ పత్తి వెంకటేష్,స్వాములు అంబాల హరీష్, పాసి కంటి శ్రీనివాస్, మల్లెల శ్రీకాంత్, జూల శ్రీధర్, బల్దే చంద్రశేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు





# ఆర్థిక సహాయం అందజేసిన చిన్ననాటి స్నేహితులు

**తెలంగాణ వీణ వలిగొండ మండలం డిసెంబర్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన చుక్క నరసమ్మ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కూతురు అనురాధతో పదో తరగతి చదివిన స్నేహితులు ఆదివారం రోజున 28 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కొమ్ము వెంకటేష్,వెనగంటి వెంకట్, రవి, కందుల చక్రపాణి ,గాడిపల్లి సురేష్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6 వ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6 వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 22, తెలంగాణ వీణ**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (%ూ ఖుఖీ%) రాష్ట్ర ఆరవ విద్యా, వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను %ూఖుఖీ% హుజూర్ నగర్ ప్రాంతీయ కార్యాలయంలో ఈ రోజు సీనియర్ నాయకులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర ఆరవ విద్య, వైజ్ఞానిక మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28 నుండి 30 వరకు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు., ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో సమీక్షతోపాటు చర్చ నిర్వహించడం జరుగు తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యా రంగం, ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుం ని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తోపాటు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లు కె.జంగయ్య, చావ రవి లు హాజరవుతారని తెలియజేశారు. ఈ మహాసభల్లో 1.భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతుంది?" అనే అంశంపై ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ ప్రసంగిస్తారని 2.విద్యలో రాజ్యాంగ విలువలు"లి అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్ .3."జాతీయ విద్యా విధానం- ప్రభుత్వ విద్య పై ప్రభావం"లి అనే అంశంపై ఎస్ఎఫ్ఐ %జీచీఖ% జాయింట్ సెక్రెటరీ కుమారి అయిషీ గోష్ ప్రసంగం ఉంటుందని తెలిపారు.



# బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

**తెలంగాణ వీణ ఆలేరు మండలం డిసెంబర్ 22**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల వెంట నిత్యం ఉండి అభివృద్ధి పదంలో ముందుకు నడుస్తున్న ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని బేడ బుడగ జంగాల ఆలేరు మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తురుపాటి అబ్బయ్య అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకైక బీసీ నాయకుడుగా గెలిచిన వ్యక్తి ఐలయ్య అన్నారు వారికి మంత్రి పదవి ఇచ్చినట్లయితే ఆలేరు అభివృద్ధి ఇంకా ముందుకెళ్లడానికి సిద్ధంగా ఉంటదన్నారు ఆలేరు ప్రాంతాన్ని సాగునీరుతో శశశ్యామలం చేసిన వ్యక్తి ఐలయ్య అన్నారు.బీసీ ఎస్సీ ఎస్టి మైనార్టీ లకు గత ప్రభుత్వాలు ఏమి చేయలేదని గెలిచిన సంవత్సరంలోనే ఆలేరు నియోజకవర్గానికి 500 కోట్లతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు

# కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అస్త్ర కన్వెన్షన్ సెంటర్ , ది కాప్ కెఫె లను ప్రారంభించిన

## – తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్





**కరీంనగర్ బ్యూరో తెలంగాణ వీణ**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అస్త్ర కన్వెన్షన్ సెంటర్ , ది కాప్ కెఫె లను ఆదివారంనాడు తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ప్రారంభించారు. కరీంనగర్ పోలీసుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యల్లో భాగంగా వీటిని ఏర్పాటు చేశామన్నారు. అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దిన అస్త్ర ఏ సి కన్వెన్షన్ సెంటర్ , ది కాప్ కెఫెలు అధికారులకు మరియు సిబ్బందికి అత్యంత తక్కువ ధరల్లో అందించేలా చర్యలు తీసుకున్నందుకుగాను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ అస్త్ర కన్వెన్షన్ సెంటర్ నగరం నడిబొడ్డున గల కమిషనరేట్ కేంద్రంలో 1100 గజాల స్థలంలో 6500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆహ్లాదకరమైన వాతావరణం లో నిర్మిచామన్నారు.ఈ హాలును సిబ్బంది యొక్క కుటుంబ శుభకార్యాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా రోజు వారి విధుల్లో నిత్యం బిజీగా వుండే పోలీస్ అధికారులు , సిబ్బందికి అత్యంత నాణ్యతతో కూడిన ఆహారం, స్నాక్స్ , అల్పాహారం అందించేలా 4000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ది కాప్ కేఫ్ ని నిర్మించామన్నారు. ఈ రెండింటిని కేవలం రెండు నెలల వ్యవధిలోనే నిర్మించామని తెలిపారు. సోమవారం నుండి ఈ రెండు కరీంనగర్ పోలీసులకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , కమిషనరేట్ లోని ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, అన్ని విభాగాల అధికారులతో పాటు సీపీఓ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వాలీబాల్ కిట్టు బహుకరణ

**తెలంగాణ వీణ ఆలేరు మండలం డిసెంబర్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని ఆరో వార్డు బహదూర్ పేటలో కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెంట్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు ఆదివారం క్రీడలని ప్రోత్సాహం చేస్తూ వార్డులోని యువకులకు వాలీబాల్ కిట్టును బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి మంచికార్యక్రమాలు ఇప్పటికైనా చేస్తూ ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వాడు యూత్ అధ్యక్షులు పరిష నరేష్,వట్టిపల్లి వినయ్, గజరాజు ప్రకాష్,పుప్పాల రాజేష్, సంఘీ రంజిత్ తదితరులు పాల్గొన్నారు



# మురికి కాల్వను తలపిస్తున్న బతుకమ్మ ఘాట్

## – మొండికుంట మాజీ ఉప సర్పంచ్ మేడవరపు. సుధీర్.

**తెలంగాణ వీణ: పినపాక నియోజకవర్గ ఇంచార్జ్.**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం,మొండి కుంట గ్రామంలో గ్రామ పొలిమేర దేవత ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ ప్రాంగణం లో దగ్గర ప్రతి సంవత్సరం గ్రామ ప్రజలు బతుకమ్మ సంబరాల లో భాగంగా,తెలంగాణా సంస్కృతి సంప్రదాయాల కు ప్రతీక అయిన ఎంగిలి పువ్వు బతుకమ్మ ,సద్దుల బతుకమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించుకుంటారు.ఇట్టి పండుగ కార్యక్రమాలకు ప్రజలకు ఏటువంటి ఇబ్బందులు కలుగకుండా గ్రామ పంచాయతీ ఘనంగా ఏర్పాట్లు చేసేది.ఈకార్యక్రమంలో భాగంగా భక్తి శ్రద్ధలతో గౌరమ్మ లకు పూజ కార్యక్రమాలు,ఆట పాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించి ప్రక్కనే వున్నటువంటి పవిత్ర గోదావరి నదికి కలిసే కాలువలో బతుకమ్మ లను నిమజ్జనం చేసేవారు.

పర్యవేక్షణ లోపం ఇప్పుడు ఈ ప్రాంతం మురికి కూపం లా తయారయ్యింది.గ్రామ పంచాయతీ పాలక వర్గం లేకపోవటం తో ,అధికారుల పర్యవేక్షణ లోపం తో ఈ కాలువలో జంతు కళేబరాలు ,చెత్త మూటలు కొంత మంది పడవేయటం తో అపరిశుభ్రంగా తయారయ్యింది.దీని వలన వ్యాధులు ప్రబలే అవకాశం కూడా లేకపోలేదు.దయచేసి ఇప్పటికైనా పంచాయితీ అధికారులు అక్కడ వ్యర్థాలు వేసే వారికి జరిమానా విధించాలని ,ఆ ప్రాంతం లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

చివరిగా..వ్యర్థాలు వేసేవారికి మనవి..

మనం ,మన ఇల్లు,ఇంటి పరిసరాలు శుభ్రంగా వుంచుకుంటాము.అలాగే మన వూరు ను కూడా శుభ్రం గా ఉంచాల్సిన భాధ్యత గ్రామ పౌరులుగా మనందరి మీద వుంది.ఈ వ్యర్థ పదార్థాల ద్వారా ఏదైనా వ్యాధులు ప్రభలితే గ్రామ ప్రజలతో పాటు గ్రామంలో వున్న మీ కుటుంబం నకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయి .ఈ విషమం ఎవరిని ఉద్దేశించి నేను అనట్లేదు.దయచేసి ఇప్పటికైనా వ్యర్థాలను,జంతు కళేబరాలు అక్కడ వేయకండి.ఎవరైనా వేసినట్టు మీ దృష్టికి వచ్చినా పంచాయితీ అధికారుల కు తెలియచేయండి.

# ఘనంగా వెంకటస్వామి (కాక) వర్ధంతి వేడుకలు

**మెట్ పల్లి తెలంగాణ వీణ (డిసెంబర్22)**

వెంకటస్వామి (కాక) వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కీర్తిశేషులు కేంద్ర మాజీ మంత్రి వర్యులు జి. వెంకటస్వామి (కాక) వర్ధంతి సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాక చేసిన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,కౌన్సిలర్ మర్రి సహదేవ్,మాజీ వైస్ చైర్మన్ కోఆప్షన్ మార్గం గంగాధర్, పూదారి నర్సాగౌడ్,చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్,మాధవరెడ్డి, శ్రీనివాస్ రావు,సుద్దాల వెంకట్ గౌడ్,రాజ్ గోపాల్,జాకీర్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సాయి గూడెం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా మహేందర్ గౌడ్

**తెలంగాణ వీణ ఆలేరు మండలం డిసెంబర్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా బైరి మహేందర్ గౌడ్ ను ఆదివారంఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పూజారి కుమార్ గౌడ్ నియామక పత్రం అందించారు ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో గ్రామంలో బిజెపి పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగ శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కామిటి గారి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గణేష్,పట్టణ అధ్యక్షులు గంగేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డెమాను నరేందర్, నాయకులు వాసు,భాను, నరసయ్య, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూర్ గ్రామస్తుల ఆందోళన

## – ఆక్రమకు గురైన భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్

**మెట్ పల్లి తెలంగాణ వీణ (డిసెంబర్22)**

అక్రమకు గురైన అటవీ భూమిని అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఆత్మకూర్ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఆదివారం మెట్పల్లి మండలం ఆత్మకూర్ గ్రామ పరిధిలోని అటవీ భూములను కొంతమంది పటిమీడి తండాకు చెందిన వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి,తమ స్వార్ధ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.ఆత్మకూర్ గ్రామస్తులు సమావేశమై అక్రమకు గురైన భూమి దెగ్గర ఆందోళన చేపట్టారు,విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సమస్యను సంబంధిత అధికారులకు తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ఆందోళను విరమించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఈ ఆక్రమణల వల్ల పశువుల మేత దొరకడం కష్టమైపోయి, పశు పోషణ పూర్తిగా సంక్షోభానికి గురవుతోందని అదనంగా,అటవీ భూముల ఆక్రమణ ప్రకృతి సమతుల్యానికి క్షీణత తీసుకురావడం మాత్రమే కాకుండా,గ్రామ సమాజానికి నేరుగా హాని కలిగించే ప్రమాదం ఉందన్నారు. ఆక్రమకు గురైనా అటవీ భూమిని తక్షణమే సంబంధిత అటవీశాఖ అధికారులు వెంటనే భూమిని స్వాధీనం చేసుకోని అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



GS9TV తెలుగు

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న

GS9TV కేబుల్ ఛానల్ , తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811
9703024024

# భూ భారతి భూ హారతి అయ్యేలా కనిపిస్తోంది

## - సర్వంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి

**తెలంగాణ వీణ మొగుళ్లపల్లి మండలం :**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం భూ హారతి అయ్యేలా కనిపిస్తోందని సర్వంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు చదువు అన్నారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంతీసుకువస్తున్న భూమాత చట్టం, ఈ పోర్టల్ భూమేతకు దారి తీస్తుందేమోనని సందేహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అంటే భూ రక్షణ సమితి అని రైతులు, ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. భూమి కోసం ప్రాణమిచ్చేది సైనికుడు, రైతు మాత్రమేనన్నారు. ఏమైనా సమస్యలు వస్తే వాటిని పరిష్కరించుకొని ముందుకెళ్లాలే తప్పా వ్యవస్థనే రద్దు చేయడం సరికాదన్నారు. ధరణిలో కుట్ర కోణం ఉన్నదని ప్రభుత్వం చెప్పడం దారుణమన్నారు. తెలంగాణలో 2.8 కోట్ల ఎకరాల భూమి ఉంటే అందులో 1.5 కోట్ల ఎకరాలు సాగు భూమి అని..17.8 లక్షల ఎకరాలు మాత్రమే వివాదాల్లో ఉన్నాయని తెలిపారు. ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన తర్వాత భూమోసాలు లేకుండా పోయాయన్నారు. రాష్ట్ర రైతలకు ఇది రక్షణ కవచంలా నిలిచిందన్నారు. ధరణితో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర క్షమించదని, ప్రజలు వెంటబడి మరీ ధరణిని తిరిగి సాధించుకుంటారని తేల్చిచెప్పారు. గతంలో కౌలుదారులు కేసులు వేస్తే 20 నుంచి 25 ఏళ్ల పాటు రైతులు కోర్టుల చుట్టు తిరిగే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. అందేకే కేసీఆర్ రైతుకు మాత్రమే భూమికి యాజమన్య హక్కు ఉండే విధంగా మార్పులు చేశారన్నారు. ధరణితో అనేక భూ సమస్యలు పరిష్కారమయ్యాయని, వంద రోజుల్లో రెవెన్యూ రికార్డులు ప్రక్షాళన చేశారన్నారు. ఆ తర్వాతే భూముల వివరాలు ధరణిలో నమోదు చేశారన్నారు. ధరణి కన్నా ముందు చార్మినార్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకునే పరిస్థితి ఉండేదన్నారు. ధరణి పోర్టల్‌తో ప్రభుత్వ భూములను కాపాడారని తెలిపారు. రిజిస్ట్రేషన్ల వ్యవస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేరువ చేసిందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకేసారి చేయడంతో రైతులకు మేలు కలిగిందన్నారు. భూ రికార్డులు సరిగ్గా ఉండడంతోనే భూముల రేట్లు పెరిగి, రాష్ట్ర సంపద పెరిగిందన్నారు. మాన్యువల్ పహాణీలతో రాష్ట్రంలో అనేక వివాదాలు ఉండేవని వాటిని ధరణి తీర్చిందన్నారు. రాష్ట్రంలో 66 లక్షల మంది రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిందని, గతంలో పంట రుణాలు కూడా వచ్చేవి కావని, ధరణి వచ్చిన తర్వాత బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం మొదలుపెట్టాయన్నారు. తద్వారా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి రైతులు విముక్తులయ్యారని తెలిపారు. భూదాన్, అటవీ, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు వాటిని పార్ట్ బీ లో చేర్చితే ఎంజాయ్ మెంట్ సర్వే చేయిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తోందని, దీని వల్ల గ్రామాల్లో లేని తగాదాలు మొదలువుతాయన్నారు. పల్లెలు ప్రశాంతంగా ఉండాలంటే ఎంజాయ్ మెంట్ సర్వే తేనె తుట్టెను కదపొద్దన్నారు. మళ్లీ 32 కాలమ్ లతో పహాణీలు తెస్తే మళ్లీ పాత వ్యవస్థ వస్తుందన్నారు. రైతుల మధ్య వివాదాలు తలెత్తి, కేసులు, ఆర్థిక భారం అవుతుందన్నారు. రాష్ట్రమంతా ఒకే సారి కాకుండా దశల వారీగా రీసర్వే చేయాలన్నారు. ఎవరూ ట్యాంపర్ చేయడానికి వీలు లేకుండా పాస్ బుక్ లు



ఉన్నాయని అలాంటప్పుడు భూధార్ కార్డులు ఎందుకని ప్రశ్నించారు. హైదరాబాద్ చుట్టుముట్టున్న ఆబాదీ భూములపై ప్రభుత్వ పెద్దల కన్ను పడిందని ప్రచారం జరుగుతోందని, భూభారతి వల్ల తప్పు జరిగితే ప్రభుత్వ ఉద్యోగులకు శిక్ష వేస్తామని భయపెట్టడం సరికాదన్నారు. భూభారతిలో కౌలుదారులు, అనుభవదారుల కాలమ్ పెట్టే ఆలోచనను

## సదా మీ సేవలో

# ప్రజా సేవ చేయడంలో మీకు మీరే సాటి..మీకు రారు ఎవరు పోటీ

**తెలంగాణ వీణ మొగుళ్లపల్లి**

శభాష్ పోలీస్ అన్నలు..ప్రజాసేవ చేయడంలో మీకు మీరే సాటి..మీకు రారు ఎవరు పోటీ అన్నట్లుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి పోలీసులు ప్రజాసేవలో నిమగ్నమయ్యారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు మొగుళ్ళపల్లి ఎస్ఐ బోనగాల అశోక్ ఆధ్వర్యంలో మండలంలోని ముల్కలపల్లి-పర్లపల్లి గ్రామాల మధ్యన మూల మలుపుల వద్ద ఏపుగా పెరిగిన ముళ్ళపోదలు వాహనదారుల రాకపోకలకు అంతరాయం కలిగిస్తుండడంతో జెసిబి సహాయంతో అట్టి ముళ్ళ పొదలను బ్లూ కోర్ట్ సిబ్బంది దగ్గరుండి తొలగించేశారు తప్పు చేస్తే కఠినంగా వ్యవహరించే పోలీసులు..ప్రజలకు ఏ ఇబ్బందులు కలిగిన ప్రజాసేవలో ముందుంటారని ఈ సందర్భంగా ప్రజలు, మానవతావాదులు, ఉద్యోగులు, మేధావులు, వారిని అభినందిస్తున్నారు.



# తెలుగు బుక్ అఫ్ రికార్డు లో చోటు దక్కించుకున్న గాలిపెల్లి కుమార్.

**కరీంనగర్ తెలంగాణ వీణ**

విజయవాడ జిల్లాలోని బందర్ రోడ్ లోని రాకూరు , గ్రంథాలయంలో తెలుగు కాల రత్నాలు స%శీ%స్కృత సంస్థ ,వారి ఆధ్వర్యంలో తెలుగు జాతీయ పురస్కరఓ తీసుకున్నారు కుమార్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు దీనికిగాను కుమార్ ని పెద్దల సమక్షంలో ప్రభుత్వ అధికారులు మరియు ప్రముఖ స్వచ్ఛంద సేవకులు ఘనంగా గజ మాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గాలిపెల్లి కుమార్ మాట్లాడుతూ నేను చేస్తున్న సేవా కార్యక్రమాల్ని గుర్తించి గత 12 సంవత్సరాల నుంచి రక్త దానాలు అన్నదానాలు సేవా కార్యక్రమాలు వివిధ ప్రాంతాల్లో వివిధ రాష్ట్రాల్లో మన నిర్వహించడం అలానే దీనికి సంస్థ కి మనకి సహకరిస్తున్న దాతలకి మిత్రులకి శ్రేయోభిలాషులకి సేవా సభ్యులకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తూ ఈరోజు చేస్తున్న సేవా కార్యక్రమాలే మనల్ని ఈ స్థాయికి తీసుకొచ్చాయని దీనికి ముఖ్యంగా నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న రక్త దాతలకు ప్రతి ఒక్కరికి అలానే సోషల్ మీడియా అన్నలకు, మిత్రులకు నన్ను కన్న తల్లిదండ్రులకి ఈ అవార్డుని అంకితం ఇస్తున్నాను .



# విఆర్వో వ్యవస్థ మళ్లీ ఏర్పాటు చెయ్యాలి

- టిజిటిఎ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధ డిమాండ్
- రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రమేష్ పాక
- తెలంగాణ టిజిఆర్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు బి. రాంరెడ్డి
- టిజిటిఎ ఉమ్మడి మెదక్ జిల్లా కమిటీ ఎన్నిక
- తెలంగాణ ఉద్యోగుల జెఎసి చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో టిజిటిఎ ఏర్పాటు





**పటాన్చెరు / డిసెంబర్ 22 / తెలంగాణ వీణ :**

క్రీస్తు శకం రాజుల కాలం నుండే రెవెన్యూ వ్యవస్థ ఉన్నదని టిజిటిఎ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధ అన్నారు. శనివారం రోజు పటన్ చెరు డివిజన్ లోని జిఎమ్ఆర్ కన్వెన్షన్ సెంటర్ లొ టిజిఆర్ఎస్ఎ రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. 30 వేల మంది విఆర్వో, విఆర్ఎ లను గత ప్రభుత్వం తొలిగించిందని కొంత మందిని ఇతర శాఖలకు బదిలీ చేసి రెవెన్యూశాఖ లొ క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న వారి మనుగడ లేకుండా చేసిందని దుయ్యబట్టారు. ప అన్యాయం గా వి ఆర్ ఏ లను గెంటి వేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇతర డిపార్ట్మెంట్లో పని చేసుకుంటూ అక్కడ అవమానాలు పడుతున్నారని అన్నారు. ఈరోజు ఈ సమావేశం చూస్తుంటే మళ్లీ మా రెవెన్యూ వ్యవస్థకు మంచి రోజులు వచ్చాయని ఆమె అన్నారు. ముఖ్యంగా 61 ఆ పైన విఅరెఏ లకు జరుగుతున్న అన్యాయం గురించి మాట్లాడారు. మా బాధంతా మీ కోసమే ఎన్ని జిల్లాలు తిరిగినా కూడా మేమంతా మీకోసమే పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. తాము ఎక్కడ మాట్లాడినా, ఏ స్టేజి మీద ఉన్న, ఏ వేదిక పై ఉన్న, ఎక్కడ ప్రెస్ మీట్ పెట్టిన 61 విఆర్ఎ గురించి మాత్రం గట్టిగా మాట్లాడుతున్నాం అని అన్నారు. ఇప్పటికైనా మన రెవిన్యూ వ్యవస్థ యొక్క ప్రభావాన్ని తెలుసుకోవాలని తెలిపారు. భూమిశిస్తూ ఉన్నప్పటి నుంచి మనము భూములను లెక్కేసినం, సర్వే చేసినం ఏ రైతుకు ఎంత భూమి ఉంది అని లెక్కలు రాసినం అని వి ఆర్ ఓ, వి ఆర్ ఎ గురించి ప్రస్తావించారు. పేద రైతు ఎవరు, పెద్ద రైతు ఎవరు ఎవరికి సంక్షేమ ఫలాలు అందాలి అని మనమే చూసినం అని అన్నారు. గత గవర్నమెంట్ వల్ల రెవెన్యూ డిపార్ట్మెంట్లో వచ్చినటువంటి అలజడి వల్ల ముఖ్యంగా నష్టపోయింది పేద ప్రజలే అని అన్నారు. ఎందుకంటే ఒక సామాన్య రైతు కావచ్చు, ఒక పేద రైతు కావచ్చు, పేద వర్గాల ప్రజలు కావచ్చు వాళ్లకి ఏదైనా అన్యాయం జరిగితే మొట్ట మొదట ఒక సహాయం కోసం ఒక రెవెన్యూ విఆర్ఏ దగ్గరికి వెళ్లేవారని గుర్తు చేశారు. ప్రజలు తాను ఎ పరిస్థితుల్లో ఉన్నాను తనకు ఎలిజిబిలిటీ ఉందా అని విఆర్వోనె అడిగే వారని చెప్పారు. గవర్నమెంట్ స్కీమ్ తమకేమైన వస్తాయా, ఇల్లు వస్తుందా, రేషన్ కార్డులు కొత్తగా వస్తున్నాయా అని మొట్ట మొదట ఒక విఆర్ఏ దగ్గరికి పోయి ప్రజలు సహాయం అడుగుతారని గుర్తు చేశారు. ఎమ్మార్వోలకు వీఆర్వోల ద్వారా చాలా వరకు సహాయం తీసుకొని నోటీసులు ఇవ్వడం జరిగేదని చెప్పారు. మొదటగా గ్రామాల్లో విఆర్వోలే ఎంక్వయిరీలు పూర్తి చేసేవారని గుర్తు చేశారు. విఆర్వోలని మళ్ళీ బ్యాక్ తీసుకురావాలి వీఆర్ఏలు ఇతర డిపార్ట్మెంట్లో పోయినవారు వాపసు రావాలని అన్నారు. అనంతరం టిజిఆర్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు బి.రాంరెడ్డి టిజి ఎ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ పాక లు పాల్గొని ప్రసంగించారు. ఈ సంఘము యొక్క ముఖ్య ఉద్యేశం రెవెన్యూ శాఖను కాపాడు కోవడానికే నని స్పష్టం చేశారు. డిప్యూటీ కలెక్టర్ల సంఘము రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ ఉద్యోగుల జెఎసి చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఈ సంఘము పనిచేస్తుందని వివరించారు. ఈ సమావేశం పలువురు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బంది మాట్లాడుతూ వారు ఎదురుకొంటున్న సమస్యలగురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా కమిటీని ప్రకటించారు. అనంతరం కొత్తగా ఎన్నికైన వారిని శాలువలతో సన్మానించారు. ఇంకా విఆర్వోలు, తహశీల్దార్ లు వివిధ రెవెన్యూశాఖ సిబ్బంది భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కిసాన్ సేవా రత్న అవార్డు అందుకున్నమాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి

**తెలంగాణ వీణ వలిగొండ మండలం డిసెంబర్ 22**


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ విజ్ఞాన ప్రతిష్ఠన్ జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు కార్యక్రమనీకి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి నరసింహులు,రాష్ట్ర నాయకురాలు కల్వ సుజాత,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీసభ్యులు కోదండరాం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాజేందర్ రెడ్డి,పానుమట్టి పావని జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్లవెంకటేశం,వాకిటి రాంరెడ్డి ఈ అవార్డు కార్యక్రమంలో వలిగొండ మండలం మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంత్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కి కిసాన్ సేవ రత్న అవార్డు మంత్రిగారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అందజేసినారు. ఈ గ్లోబల్ సదస్సులో వేణు రెడ్డి. భవాని రెడ్డి.మరియు జిల్లా అధికారులు కలెక్టర్ హనుమంతరావు.అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు.జిల్లాల నుండి మరియు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో రైతులు రైతు కుటుంబ సభ్యులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ వేషధారణీ లో చిన్నారులు పాల్గొన్నారు. సేంద్రియము స్టాల్స్ ఏర్పాటు చేసినారు. రైతులకు ఘనంగా సన్మానం చేసినారు.



# పాడి రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

**తెలంగాణ వీణ ఆలేరు మండలం డిసెంబర్ 22**


యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో శ్రీకృష్ణ పాల సంఘం సభ్యులు ఎలుగల రంగయ్య గత కొద్ది రోజుల క్రితం చనిపోగా ఆదివారం మదర్ డైరీ సంస్థ నుండి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ దూడల సురేష్, డైరెక్టర్లు జూ కంటి శంకర్, మొరిగాడి అశోక్, గాండ్ల శ్రీకాంత్,రత్నకుమార్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.




# వలస గొత్తికోయాల సంక్షేమమే పోలీసుల లక్ష్యం - ఎస్ఐ. రాజేందర్.

**తెలంగాణ వీణ: పినపాక నియోజకవర్గ ఇంచార్జ్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరక గూడెం మండలంలో వలస అధివాసులైన గొత్తి కోయాల సమస్యలను పరిష్కరించడమే పోలీసుల లక్ష్యమని కరకగూడెం ఎస్ఐ రాజేందర్ తెలిపారు. ఆదివారం అనంతారం పంచాయితీ కొత్తూరు వలస ఆదివాసీ గ్రామస్థులకు ఎస్ఐ రాజేందర్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనీ విద్య, క్రీడలలో ఆసక్తి చూపాలని పిలుపునిచ్చారు. మారుమూల గ్రామాలకు అనుమానితులుగా కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది తెలిపారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన నేరుగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.








# పుష్ప 2 సినిమాను ఎంజాయ్ చేస్తున్న స్మగ్లర్.. పోలీసులు ఏం చేశారంటే

ముంబై: డ్రగ్స్ స్మగ్లింగ్‌తోపాటు రెండు హత్యా కేసుల్లో నిందితుడైన వ్యక్తి పుష్ప 2 సినిమా చూస్తూ ఆనందంలో మునిగిపోయాడు. అయితే థియేటర్‌లోకి ప్రవేశించిన పోలీసులు అతడికి షాక్ ఇచ్చారు. వారి కళ్లగప్పి తప్పించుకుని తిరుగుతున్న ఆ నిందితుడ్ని అరెస్ట్ చేశారు. (%హాఎబస్త్రస్త్రశ్రీవతీ ఝుబస్త్రష్ట్ర ఐబతీఅఅస్త్రూబంస్త్రఝుఖ 2 హాషతీవవఅఅఅస్త్ర%) మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. గ్యాంగ్‌స్టర్ విశాల్ మేష్రామ్‌పై 27 కేసులున్నాయి. ఇద్దర్ని హత్య చేయడంతోపాటు డ్రగ్స్ స్మగ్లింగ్‌కు పాల్పడిన అతడ్ని అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అయితే గత పది నెలలుగా వారి కళ్లగప్పి తప్పించుకుని తిరుగుతున్నాడు.%కాగా, విశాల్ ఇటీవల కొత్త కారు కొన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. అతడి కదలికలపై నిఘా పెట్టారు. హీరో అల్లు అర్జున్ తాజా మూవీ 'పుష్ప 2: ది రూల్' సినిమా చూడటం పట్ల అతడు ఆసక్తి చూపుతున్నట్లు పసిగట్టారు. గురువారం అర్ధరాత్రి వేళ మల్టీప్లెక్స్‌లో ఆ సినిమా చూడటంలో నిమగ్నమైన విశాల్‌కు షాక్ ఇచ్చారు.మరోవైపు థియేటర్‌కు చేరుకున్న పోలీసులు ముందు జాగ్రత్తగా కారు టైర్లలో గాలి తీసేశారు. ఆ తర్వాత సినిమా హాల్‌లోకి ప్రవేశించారు. పుష్ప సినిమా చూడటంలో బిజీగా ఉన్న విశాల్‌ను చుట్టుముట్టి అతడ్ని అరెస్ట్ చేశారు. మిగతా ప్రేక్షకులకు ఇబ్బంది కలుగకుండా వెంటనే అతడ్ని అక్కడి నుంచి తీసుకెళ్లారు. సినిమా సన్నివేశాన్ని తలపించేలా ఉన్న ఇది చూసి ప్రేక్షకులు షాక్ అయ్యారు.






# అయిష్టంగానే.. అబ్బాయిగా!



ఎంతోమంది ఆర్టిస్టులు బాలనటులుగా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. సహజమైన నటనతో మెప్పించి.. సక్సెస్ కొట్టారు. అలా.. బాలనటుడిగా ఒక తరానికి గుర్తుండిపోయిన నటి.. అహ్సాస్ చన్నా! పరిశ్రమలోకి అబ్బాయిగా అడుగుపెట్టి.. ఇప్పుడు హీరోయిన్‌గా రాణిస్తున్నది. అయితే, బాల్యంలో తాను బలవంతంగానే బాలుడి పాత్రలు వేసినట్లు తాజాగా చెప్పుకొచ్చింది.%ముంబయిలోని పంజాబీ సిక్కు కుటుంబంలో జన్మించిన అహ్సాస్ చన్నా.. ఐదేళ్ల వయసులోనే బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. 'వాస్తు శాస్త్రం' చిత్రంలో సుస్మితాసేన్ కొడుకు 'రోహన్'గా వెండితెరకు పరిచయమైంది. 2004లో విడుదలైన ఈ చిత్రానికి సెన్సేషనల్ డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వం వహించారు. 2006లో కరణ్ జోహార్ దర్శకత్వం వహించిన హిట్ చిత్రం.. 'కభీ అల్విదా నా కెహనా'లోనూ షారుఖ్ ఖాన్ %-% ప్రీతి జింటా కొడుకు 'అర్జున్' పాత్రలో ఒదిగిపోయింది.ఈ సినిమా అహ్సాస్‌కు మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఆ తర్వాత 'మై ఫ్రెండ్ గణేశ్' చిత్రంలో వినాయకుడి స్నేహితుడు 'ఆశు'గా అలరించింది. ఇలా.. బాలనటిగా కంటే, బాల నటుడిగానే ప్రేక్షకులకు దగ్గరైంది అహ్సాస్ చన్నా. అయితే, తనకు ఏమాత్రం ఇష్టం లేకుండానే సినిమాల్లో అబ్బాయి పాత్రలు చేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది చన్నా! తాజాగా ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ విషయాలను వెల్లడించింది.తమ కుటుంబ సంప్రదాయంలో భాగంగా.. చిన్నతనంలో ఆమెకు గుండు చేయించారట. అప్పుడే 'వాస్తుశాస్త్రం' ఆడిషన్స్ పాల్గొన్నది చన్నా. ఆమె నటనకు ఫిదా అయిన సినిమా బృందం.. బాలనటుడి పాత్రకు ఎంపిక చేసింది. ఆ సినిమా హిట్ అవ్వడంతో.. చన్నాకు వరుస అవకాశాలు దక్కాయి. అయితే.. అవన్నీ అబ్బాయి పాత్రలే! దాంతో బాలీవుడ్ డిమాండ్ మేరకు.. తాను ఎప్పుడూ జుట్టు కత్తిరించుకొనే ఉండేదాన్ననీ, అబ్బాయిల్లానే డ్రెస్సింగ్ చేసుకునేదాన్ననీ వెల్లడించింది.ఈ విధానం తనను మానసికంగా చాలా ప్రభావితం చేసిందనీ చెప్పుకొచ్చింది. "కభీ అల్విదా..' తర్వాత అబ్బాయి పాత్రలు మానేద్దామని అనుకున్నా.. మంచి అవకాశాలు రావడంతో కొనసాగించక తప్పలేద'ని ఆమె వాపోయింది. ప్రస్తుతం హీరోయిన్‌గా సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ బిజీగా మారిపోయిందీ భామ. ఇన్‌స్టాలోనూ అనేక బ్రాండ్లకు అంబాసిడర్‌గా పనిచేస్తున్నది.



# అనుకున్నట్టే ట్రోల్ చేశారు

మాటల్లో పొరపాట్లు దొర్లడం సహజం. ముఖ్యంగా సినిమాల విషయంలో ఓ పేరుకు బదులు మరో పేరు చెప్పేయడం ప్రతి ఒక్కరికీ జరుగుతూనే ఉంటుంది. ఇటీవల రష్మిక మందన్నా ఓ ఇంటర్వ్యూలో అలాంటి పొరపాటే చేసింది. విజయ్ 'గిల్లీ' సినిమా గురించి మాట్లాడుతూ 'నేను థియేటర్లో చూసిన తొలి సినిమా 'గిల్లీ'. వెండితెరపై చూసిన తొలి హీరో విజయ్ సార్. అందులోని పాటలంటే నాకు చాలా ఇష్టం. ఆ పాటలకు ఎన్నోసార్లు స్టేజ్‌పై డాన్సులు చేశా.' అని చెప్పుకొచ్చింది. అంతవరకూ బాగానే ఉంది.. చివర్లో 'గిల్లీ.. తెలుగులో మహేశ్ సార్ నటించిన 'పోకిరి'కి రీమేక్' అని సెలవిచ్చేసింది. నిజానికి 'గిల్లీ'.. మహేశ్ 'ఒక్కడు' సినిమాకు రీమేక్.%మరి సోషల్ మీడియా ఊరుకుంటుందా!? ట్రోల్స్ మొదలయ్యాయి. ఆ వీడియో షేర్ చేస్తూ, రష్మికను ఆటపట్టించడం మొదలుపెట్టారు. దాంతో నాలిక కరుచుకున్న మన నేషనల్ క్రష్.. వెంటనే మరో వీడియో పోస్ట్ చేసింది.. 'గిల్లీ.. ఒక్కడు రీమేక్ కదా.. ఇంటర్వ్యూ అవ్వగానే అనుకున్నా వీడియోను ట్రోల్ చేస్తారని.అనుకున్నట్టే జరిగింది.. నిజంగా సారీ.. 'పోకిరి'ని అదే పేరుతో తమిళంలో రీమేక్ చేశారుకదా.. నాకు తెలుసు. ఏదేమైనా నాకు వారి సినిమాలన్నీ ఇష్టమే..' అంటూ ఫన్నీ ఎమోజీలు జోడించింది రష్మిక. ఇదిలావుంటే.. 'పుష్ప2' హిట్‌తో మంచి జోష్ మీదున్న ఈ అందాల భామ చేతులో ప్రస్తుతం దక్షిణాదితోపాటు బాలీవుడ్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. కుబేరా, ఛావా, సికిందర్, ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రాల్లో ఆమె నటిస్తున్నది.

# జగన్నాటకం ఓటీటీ హిట్ హరికథజి డిస్నీం

తారాగణం: రాజేంద్ర ప్రసాద్, శ్రీరామ్, అర్జున్ అంబటి, దివీ, పూజిత పొన్నాడ తదితరులు దర్శకత్వం: మ్యాగీ పురాణాలు.. ఇతిహాసాలు.. దుష్ట శిక్షణ-శిష్ట రక్షణ నేపథ్యంలో ఎన్నో సినిమాలు వచ్చాయి. శ్రీమహావిష్ణువు దశావతారాలు ఎత్తడం.. దుర్మార్గుల ఆట కట్టించడం.. లోకానికి మేలు చేయడం ఇతివృత్తంగా ఎన్నో కథలు వచ్చాయి. ఇప్పుడు వెబ్ సిరీస్‌లూ అదేబాట పడుతున్నాయి. దశావతారాల నేపథ్యంలో.. దుష్ట శిక్షణే లక్ష్యంగా డిస్నీం హాట్‌స్టార్‌లోకి వచ్చిన తెలుగు వెబ్ సిరీస్.. హరికథ.1980 దశకం నేపథ్యంలో 'అరకు' పరిసర ప్రాంతాల్లో నడుస్తుందీ కథ. అక్కడ రంగాచారి (రాజేంద్ర ప్రసాద్) బృందం నాటకాలు వేస్తూ ఉంటుంది. దశావతార ఘట్టాలకు సంబంధించి ఒక్కోరోజు ఒక్కో నాటకాన్ని ప్రదర్శిస్తుంటుంది. అయితే.. రంగాచారి ఏ అవతారం గురించి నాటకాన్ని ప్రదర్శిస్తాడో.. ఆ అవతారం చేతిలో ఆ ఊరికి చెందిన ఒక్కో వ్యక్తి ప్రాణాలు కోల్పోతూ ఉంటాడు. అలా.. ఊరి వ్యక్తులు దారుణ హత్యలకు గురవుతుండటం.. అందరిలోనూ భయాన్ని కలిగిస్తుంది. ఒకనాడు నృసింహ అవతారం ఒకర్ని చంపుతుండగా.. ఒక వ్యక్తి చూస్తాడు. దాంతో, భగవంతుడే దుష్టులను శిక్షిస్తున్నాడంటూ జనంలో ప్రచారం మొదలవుతుంది.మరోవైపు.. విరాట్ (శ్రీరామ్), భరత్ (అర్జున్ అంబటి) ఇద్దరూ మంచి మిత్రులు. ఇద్దరూ పోలీస్ ఆఫీసర్లు. భార్యను కోల్పోయి, కూతురుతో కలిసి భరత్ దగ్గరికి వస్తాడు విరాట్. ఒకరోజు భరత్ కూడా హత్యకు గురికావడంతో.. ఆ హత్యతోపాటు అంతకుముందు జరిగిన హత్యల గురించీ ఆరా తీస్తాడు విరాట్. రంగాచారి వేస్తున్న నాటకాలకు.. ఈ హత్యలకు ఏదో సంబంధం ఉందని అనుమానిస్తాడు. అసలు రంగాచారి నేపథ్యం ఏమిటి? హత్యకు గురవుతున్న వాళ్లంతా అంతకుముందు ఏం చేశారు? అనే విషయాలు తెలియాలంటే.. 'హరికథ'ను వీక్షించాల్సిందే!



# అలా సెర్చ్ చేయడం బాధించింది

కష్ట సమయాల్లో ఇష్టమైనవారి ప్రేమను పొందడమే అసలైన



లగ్జరీ.. అంటున్నది బుల్లితెర నటి హీనా ఖాన్! అందానికి తగ్గ అభినయంతో.. టీవీ స్టార్‌గా ఎదిగింది హీనా! జెట్ వేగంతో దూసుకెళ్తున్న ఆమె కెరీర్‌కు.. 'క్యాన్సర్' సడెన్ బ్రేకులు వేసింది. ఈ ఏడాది ప్రారంభంలోనే తాను బ్రెస్ట్ క్యాన్సర్ బారినపడ్డట్టు చెప్పి.. అభిమానులను షాక్‌కు గురిచేసింది. ఒక పక్క కీమోథెరపీ చేయించుకుంటూనే.. అడపాదడపా కెరీర్‌కు సంబంధించిన ఈవెంట్లలోనూ మెరుస్తున్నది.%ఇటీవలే.. గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన టాప్-10 నటీనటుల జాబితాలోనూ చోటు దక్కించుకున్నది. అయితే, ఇది తనకు ఏమాత్రం గర్వించదగ్గ విషయం కాదనీ.. అనారోగ్య పరిస్థితుల వల్ల ఇలా గూగుల్ మోస్ట్ సెర్చ్‌లో ఉండే పరిస్థితి ఎవరికీ రావొద్దని కోరుకుంటున్నట్టు 'ఇన్‌స్టా'లో పోస్ట్ పెట్టింది.తానున్న ఈ క్లిష్ట పరిస్థితుల్లో.. తన వర్క్, తన విజయాల గురించి అభిమానులు వెతికి ఉంటే బాగుండేదని రాసుకొచ్చింది కూడా! తాజాగా, తన క్యాన్సర్ చికిత్స ప్రయాణాన్ని.. అందులో ఎదురవుతున్న సవాళ్లనూ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నది. కీమోథెరపీ వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలిసే ఫొటోను ఇన్‌స్టా పేజీలో షేర్ చేసింది.ఈ ఫొటో చూసిన ఆమె అభిమానులు.. కంటతడి ఎమోజీలతో తమ మద్దతు తెలుపుతున్నారు. కఠినమైన సవాళ్లు ఎదురవుతున్నా.. సానుకూలంగా స్పందిస్తూ సాగుతున్న హీనా ఖాన్ ప్రయాణం.. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నదని నెటిజన్లు కొనియాడుతున్నారు. 'ఏ రిశ్తా క్యా కహ్లాతా హై' ధారావాహికతో ఓవర్‌నైట్ స్టార్‌గా ఎదిగింది హీనా ఖాన్. ఆ తర్వాత హిందీ బిగ్‌బాస్‌లోనూ ఎంట్రీ ఇచ్చింది.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written